ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA
PUMPS & MOTORS
Authorised Dealers for
Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 272, పేజీలు - 09

గురువారం, జనవరి 11, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

# ప్రతిపక్ష నేతగా కేసీఆరే

## - ఎంపీగా కేటీఆర్, బీఆర్ఎస్ కొత్త స్ట్రాటజీ ఫిక్స్?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ఎలా ఉంటారన్న దానిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు హైలెట్ అవుతున్నాయి. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంపై సమీక్ష నిర్వహించిన కేటీఆర్ ఈ సందర్భంగా కేసీఆర్ కోలుకున్న తర్వాత చేయబోయే రాజకీయాలపై మాట్లాడారు. సీఎం అనే రెండక్షరాల కంటే కేసీఆర్ అనే మూడు అక్షరాలే పవర్ ఫుల్ అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సీఎంగా ఉండటం కన్నా ప్రతిపక్ష నేతగా ఉండటమే కాంగ్రెస్ పార్టీకి డేంజర్ అన్నారు. అలాంటి కేసీఆర్ రానున్న రోజుల్లో కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఎలా ఉంటుందో ఊహించుకోమన్నారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ ఎంత డేంజర్ అవుతారన్న సంగతి పక్కన పెడితే కేసీఆర్ పూర్తిగా రాష్ట్ర రాజకీయాల్లోనే ఉండబోతున్నారని కేటీఆర్ స్పష్టమైన హింట్ ఇచ్చారన్న అభిప్రాయం మాత్రం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది.

### ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఉండబోరని భావిస్తున్న బీఆర్ఎస్ క్యాడర్

భారత రాష్ట్ర సమితి పరాజయం తర్వాత కేసీఆర్ చేయబోయే రాజకీయంపై అనేక విశ్లేషణలు వచ్చాయి. జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టి టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చినందున కేసీఆర్ ఇక జాతీయ రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తారని అనుకున్నారు. నిజానికి కేసీఆర్ చాలా కాలంగా తెలంగాణలో పార్టీ వ్యవహారాలను పూర్తిగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అప్పగించారు. కేసీఆర్ పూర్తిగా పార్టీని ఇతర రాష్ట్రాల్లో విస్తరించడంపైనే దృష్టి పెట్టారు. కేసీఆర్‌కు సహాయంగా కవిత ఉంటున్నారు. కవిత ఎంపీగా చేసి ఉండటంతో పాటు జాతీయ పార్టీలతో అనేక విషయాల్లో అభిప్రాయాలు పంచుకునే విషయంలో ముందు ఉంటున్నందున బీఆర్ఎస్‌కు ఢిల్లీలో గట్టి వాయిస్‌గా కవిత ఉన్నారు. ఈ కారణంగా కేసీఆర్ ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత కూడా జాతీయ రాజకీయాలపైనే దృష్టి పెడతారని అనుకున్నారు. పైగా తెలంగాణ సాధించిన నేతగా పదేళ్ల పాటు తిరుగులేని అధికారం చెలాయించిన లీడర్‌గా అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉండటం ఆయనకు ఇష్టం లేదని అనుకున్నారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి సభానాయకుడిగా ఉంటే తాను ప్రతిపక్ష నేతగా ఉండటం ఆయనకు ఇష్టం లేదని అనుకున్నారు. తొలి అసెంబ్లీ సమావేశాల సమయంలోనే కేసీఆర్ బాత్‌రూంలో జారిపడటంతో అసెంబ్లీకి హాజరయ్యే అవకాశం లేకుండా పోయింది. ఎమ్మెల్యేగా కూడా ఇంకా ప్రమాణ స్వీకారం చేయలేదు. వచ్చే నెలలో కేసీఆర్ కోలుకుంటారు. బడ్జెట్ సమావేశాలు కూడా అదే నెలలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే అవకాశం ఉంది.

### లోక్‌సభకు కేటీఆర్ పోటీ చేస్తారంటున్న బీఆర్ఎస్ వర్గాలు

కేసీఆర్ మెదక్ నుంచి లోక్ సభకు పోటీ చేయడం ఖాయమని ఎక్కువ మంది నమ్ముతున్నారు. కానీ హఠాత్తుగా కేటీఆర్ లోక్‌సభకు పోటీ చేస్తారని బీఆర్ఎస్ వర్గాలు చెప్పడం ప్రారంభించాయి. కేటీఆర్ లోక్‌సభకు పోటీ చేస్తారన్న సమాచారం బయటకు వచ్చిన రెండు రోజులకే.. కవిత నిజామాబాద్ నుంచి పోటీ చేయడం లేదన్న సంకేతాలు ఇచ్చారు. ఇది బీఆర్ఎస్ నేతల్ని ఆశ్చర్య పరుస్తోంది. కవిత కూడా నిజామాబాద్ నేతలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంత మంది నేతలు కార్యకర్తలను కూడా కలవనీయలేదన్నారు. తాను స్వయంగా కార్యకర్తలను కలిసేందుకు వస్తే రకరకాల అడ్డంకులు సృష్టించారని కవిత వ్యాఖ్యానించారు. జిల్లాలో పార్టీ పనితీరుపై నేతలు అంతా ఆత్మ పరిశీలన చేసుకోవాలని తాజా పలువురు మాజీ ఎమ్మెల్యేల పై పరోక్షంగా కామెంట్స్ చేశారు కవిత. తెలంగాణ ఉద్యమంలో అండగా నిలబడ్డ నిజామాబాద్ జిల్లాలో ఓడిపోయాము అంటే ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. కవిత వ్యాఖ్యలతో పోటీకి ఆమె సిద్ధంగా లేరని తెలిపోయినట్లయింది. కవిత నిజామాబాద్ నుంచి పోటీ చేయడం లేదా అసలు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదా అన్నదానిపై స్పష్టత లేదు. కానీ కేటీఆర్ లోక్‌సభకు పోటీ చేస్తే కవిత ఎమ్మెల్సీగానే కొనసాగే అవకాశం ఉందని భావిస్తున్నారు. సికింద్రాబాద్ లేదా మల్కాజిగిరి సీట్లపై ఇప్పటికే కేటీఆర్ సర్వే చేయించుకుంటున్నారని చెబుతున్నారు. ఈ పరిణామాలు కేటీఆర్ తాజా ప్రకటనలను చూస్తే ఎంపీగా కేటీఆర్ వెళ్తే తెలంగాణలో కేసీఆర్ మళ్లీ చార్జ్ తీసుకుంటారని అనుకోవచ్చు.



### తెలంగాణలో పార్టీని నిలబెట్టుకోవడమే కేసీఆర్‌కు టాస్క్

భారత రాష్ట్ర సమితి ఇప్పుడు అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో ఏక కాలంలో పోరాడాల్సి ఉంది. బీఆర్ఎస్ కు ఎలాంటి అధికార బలం లేదు సరి కదా పదేళ్ల పాటు పాలన చేసినందున అనేక రకమైన ఆరోపణలు, విచారణలు ఎదుర్కోవడానికి రెడీగా ఉండాల్సి ఉంది. అదే సమయంలో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంతో క్యాడర్ చాలా వరకూ సైలెంట్ అయిపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో గెలుచుకున్నన్ని సీట్లు అయినా

6లో ▶

# పాతికేళ్లలో దేశ రూపురేఖలే మార్చేస్తాం

## - ఇది భారత్‌కి అమృత కాలమన్న మోదీ



గాంధీనగర్ (ప్రశ్న న్యూస్) మరో 25 ఏళ్లలో భారత్‌ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్నదే తమ లక్ష్యం అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 2024 సదస్సులో ఈ వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈ సదస్సుని ప్రారంభించిన ప్రధాని మోదీ మౌలిక వసతుల పరంగా భారత్ ఎంతో వృద్ధి సాధించిందని వెల్లడించారు. తయారీ రంగంలోనూ గతంతో పోల్చుకుంటే చాలా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. వచ్చే పాతికేళ్లు దేశానికి అమృత్ కాల్ అని అన్నారు. ఈ మధ్యే భారత్ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంది. ఇప్పుడు పూర్తిగా వచ్చే పాతికేళ్లపైనే దృష్టి పెడుతున్నాం. భారత్100వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలి. అంటే వచ్చే పాతికేళ్లూ మనకు అమృత్ కాలమే. ఇలాంటి అమృత్ కాలంలో ఇలాంటి సదస్సు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రధాని. ఈ సదస్సులో బడా వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. గుజరాత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వాళ్లంతా ఆసక్తి చూపించారు. 2 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు ఇప్పటికే అదానీ ప్రకటించారు. అంతే కాదు లక్ష మందికి

6లో ▶

# చంద్రబాబుకు బిగ్ రిలీఫ్

## - అన్ని కేసుల్లోనూ ముందస్తు బెయిల్



అమరావతి (ప్రశ్న న్యూస్) చంద్రబాబుకు ఏపీ హైకోర్టు అన్ని కేసుల్లోనూ ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఐఆర్ఆర్, మద్యం, ఇసుక కేసుల్లో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపి ఈ మేరకు నిర్ణయం ప్రకటించారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసిన తర్వాత మరికొన్ని కేసులు తెరపైకి వచ్చాయి అమరావతి ఇన్నర్ రింగ్

6లో ▶

# తెలంగాణలో నిరంతర వెలుగు

## - కొత్త విద్యుత్ పాలసీపై రేవంత్ ప్రత్యేక కసరత్తు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ తేవాలని సీఎం జగన్ నిర్ణయించుకున్నారు. విద్యుత్తు రంగ నిపుణులు, వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాసనసభలో చర్చించి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర విద్యుత్తు విధానాన్ని అమలుచేయాల్సిన అవసరముందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం సుదీర్ఘంగా

6లో ▶

# తెలంగాణ శకటం థీమ్ ఖరారు

## - చుట్టూ ఆ కళాకారులతో నృత్యాలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జనవరి 26న ఢిల్లీలోని కర్తవ్య పథ్ (రాజ్ పథ్) లో జరిగే గణతంత్ర దిన వేడుకల్లో తెలంగాణ శకటం ఈసారి కనిపించనుంది. ఈసారి తెలంగాణ శకటం థీమ్ కూడా ఇప్పటికే ఖరారు కాగా వాటిని కేంద్రం ఎంపిక చేసింది. గత మూడు నాలుగేళ్లుగా గణతంత్ర వేడుకల్లో తెలంగాణ శకటం కనిపించకుండా ఉన్న సంగతి తెలిసిందే. మదర్ ఆఫ్ డెమోక్రసీ పేరుతో ఈ ఏడాది తెలంగాణ శకటం రాజ్ పథ్ లో కనిపించనుంది. చాకలి ఐలమ్మ, కొమరం భీం, రాంజీ గోండు తదితర పోరాట యోధులతో శకటాన్ని ఏర్పాటు చేశారు. ఈ థీమ్‌కు కేంద్ర రక్షణ శాఖ ఆమోదం తెలిపింది. జనవరి 26న కర్తవ్య పథ్‌లో తెలంగాణ శకటం మదర్ ఆఫ్ డెమోక్రసీ

6లో ▶

# ఎన్నికల వేళ ఆట మొదలు

## - సీఎం జగన్ సంచలన నిర్ణయాలు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో ఎన్నికల రాజకీయం హీటెక్కుతోంది. సీఎం జగన్ తన పార్టీ అభ్యర్దుల ఖరారు ప్రక్రియ వేగవంతం చేసారు. పలు నియోజకవర్గాల్లో ఇంఛార్జ్ లను మారుస్తున్నారు. గెలుపే ప్రామాణికంగా సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ అభ్యర్దులను ఎంపిక చేస్తున్నారు. ప్రతిపక్షాలు పొత్తు ఖరారైనా ఎన్నికల కసరత్తు ప్రారంభించ లేదు. సీఎం జగన్ ఇక పార్టీ కేడర్ తో వరుస సమావేశాలకు నిర్ణయించారు. అదే విధంగా ఇక ప్రజల్లోనే ఉండాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు



తెలుస్తోంది.

### సీఎం జగన్ కొత్త వ్యూహాలు

ముఖ్యమంత్రి జగన్ అభ్యర్దుల ఎంపిక

6లో ▶

# వాహనదారులకు గుడ్ న్యూస్

## - జనవరి 31వరకూ గడువు పొడిగింపు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్లను రాయితీతో చెల్లించేందుకు ప్రభుత్వం ఇచ్చిన ఆఫర్ ముగిసింది. దీనికి వాహనదారుల నుంచి అనూహ్య స్పందన లభించింది. అయితే సర్వర్ సమస్యల కారణంగా ఆన్ లైన్లో ఎక్కువ మంది ఈ అవకాశం వినియోగించుకోలేక పోయామంటూ ఫిర్యాదులు చేశారు. దీంతో వీరంతా చెల్లింపు కేంద్రాలకు క్యూ కట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ట్రాఫిక్ చలాన్ల చెల్లింపు గడువును ఈ నెలాఖరు

6లో ▶

# రామమందిరం పొలిటికల్ ప్రాజెక్టు

## - ఆరెస్సెస్, బీజేపీ ఈవెంట్ గా అభివర్ణన
## - మేం హాజరు కాబోమన్న కాంగ్రెస్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అయోధ్యలో ఈ నెల 22న జరిగే రామమందిర ప్రారంభోత్సవం, విగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి దేశవ్యాప్తంగా దాదాపు 7 వేల మంది వరకూ ఆహ్వానాలు వెళ్లాయి. వీరిలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులతో పాటు పలువురు సెలబ్రిటీలు, ఇతరులు ఉన్నారు. ఇదే క్రమంలో ఆలయ ట్రస్టు నుంచి కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, అధిర్ రంజన్ చౌదరికి కూడా ఆహ్వానాలు వెళ్లాయి. అయితే కాంగ్రెస్ పార్టీ వీటిపై కీలక నిర్ణయం తీసుకుంది. అయోధ్యలో జరిగే రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కాకూడదని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు ఆలయ ట్రస్టు పంపిన ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో ఈ నెల 22న జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలెవరూ హాజరుకావడం లేదని

6లో ▶

# లైన్ క్లియర్, త్వరలో ఉద్యోగాల భర్తీ

## - టీఎస్పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామా
## - ఆమోదముద్ర వేసిన గవర్నర్ - త్వరలో కొత్త కమిషన్ ఏర్పాటు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కొత్త ఛైర్మన్, సభ్యుల నియామకానికి లైన్ క్లియర్ అయింది. ఇటీవల కమిషన్ ఛైర్మన్ పదవికి జనార్ధన్ రెడ్డి సహా, సభ్యులు రాజీనామా చేయగా గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదముద్ర వేశారు. కాసేపటిక్రితం వారి రాజీనామాలకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో కొత్త సభ్యుల నియామకానికి లైన్ క్లియర్ అయింది. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాగానే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను గవర్నర్ తమిళి సై సౌదరరాజన్‌కు పంపించారు. గతేడాది టీఎస్పీఎస్సీ నిర్వహించిన పలు పరీక్షల పేపర్లు లీక్ కావటం ఫలితంగా కొన్ని రద్దవటం, మరికొన్ని

6లో ▶

# ధరణిపై ఐదుగురు సభ్యులతో కమిటీ

## - భూముల్లో అవకతవకలపై ఫోకస్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ధరణిలో భూ సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు వేసింది. ధరణి పోర్టల్‌లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పేరుతో భూముల రిజిస్ట్రేషన్లలో జరిగిన అవకతవకలను కూడా వెలికితీయనుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ధరణిపై వేసిన కమిటీలో కన్వీనర్‌తోపాటు నలుగురు సభ్యులను నియమించింది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రైతుల సమస్యలపై పట్టున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ

6లో ▶

# ఇంటర్ లో వెనుక బడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ,

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా .

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )ఇంటర్ లో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ మెదక్ జిల్లా ను ఇంటర్ ఫలితాలు లో రాష్ట్ర%శీ% లోనే మొదటి స్థానం లో ఉంచాలని ,జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇంటర్ కాలేజ్ అధికారులను అదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో బుదవారం ఇంటర్ కళాశాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,సబ్జెక్ట్ కౌన్సిలర్స్ తయారు చేసిన ప్రత్యేక బేసిక్ లేర్నింగ్ మెటీరియల్ ను ఆవిష్కరించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ,ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ కి అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు దగ్గర గా ఉన్నాయని ,మెదక్ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం లో పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు 6,506 మంది ,రెండవ సం :లో పరీక్షలు రాసే విద్యార్థులు 6,653 మంది మొత్తం 13,159 మంది పరీక్షలకు హాజరవుతున్నారు అని అన్నారు. విద్యార్థులు, తల్లితండ్రులు , అధ్యాపకులు సమిష్టిగా ఇంటర్ లో మంచి ఫలితల కోసం ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థులు , ఫోన్ ఇతర సోషల్ మీడియా లకు దూరం గా ఉండి తల్లితండ్రుల కష్టానికి ఫలితం అందించాలన్నారు .మెదక్ జిల్లా లో ఉన్న 63 ఇంటర్ కళాశాలలో విద్యార్థులను %బాదీజణ% గ్రూప్ గా విభజించమని ,%జ,ణ% గ్రూప్ విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.%బా,దీ,జ,ణ% గ్రూపు ల వారీగా విద్యార్థులను



వాట్సప్ గ్రూప్ లు గా విభజించి నిరంతరం పర్యవేక్షి%శీ%చలన్నరు.జనవరి 1 వ తేదీ నుంచి ఇంటర్ విద్యార్థుల లకు స్పెషల్ స్టడీ అవర్స్ ,స్పెషల్ స్లీప్ టెస్ట్ లు నిర్వహిస్తున్నమన్నరు. ఉదయం 5 గంటలకు విద్యార్థులను నిద్ర లేపి చదివించాలని పేర్కొన్నారు.మెదక్ జిల్లా లో ప్రభుత్వ ,ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి స్టడీ మెటీరియల్ అందింస్తున్నమన్నారు.చదువుల్లో వెనకబడిన విద్యార్థుల కోసంప్రత్యేకశ్రద్ధతీసుకోవాలన్నారు.విద్యార్థులు పరీక్షల్లో ఉతిర్ణత కోసం, సబ్జెక్ట్ వారీగా, అర్హులైన ,అనుభవం గల సబ్జెక్ట్ నిపుణులు శ్రద్ద చూపాలన్నారు. డ్రాప్ ఔట్ శాతం తగ్గించలా ని కళాశాల అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఎస్సీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి మాట్లాడుతూ 2023-2024 విద్య సం :నికి సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతనాలు కోసం ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న %బాజ,బా ,దీజ ఒ% మైనార్టీ విద్యార్థులు 31 జనవరి 2024 లోపు దరఖాస్తు



చేసుకోవాలన్నారు .ఫ్రెష్ విద్యార్థులు కులము ,ఆదాయము ,బ్యాంక్ పాస్ బుక్ పుస్తకం , ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలు , బోనాఫైడ్ సర్టిఫికేట్ , చదువుతున్న కోర్స్ కు సంబందించి ధృవ పాత్రలతో epass.cgg.gov.in వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు . రెన్యూ వల్ విద్యార్థులు పాత దరఖాస్తు అప్లికేషన్ నంబర్ , జీరాక్స్ పాత్రలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత కళాశాల యాజమాన్యం తమ కళాశాల యందలి అర్హత గల విద్యార్థుల అందరితో దరఖాస్తు చేయించి హార్డ్ కాపీలు సంబంధిత సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం కు పంపాలన్నారు. ఉపకార వేతనాల లాగిన్ లు పెండింగ్ లో ఉన్నాయని ,లాగిన్ లను ప్రిన్సిపల్ లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ, %ఎ% అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, ప్రిన్సిపల్ కౌన్సిలర్స్ అవనిశ్ రెడ్డి ,శశిధర్ ,శ్రీనివాస్ గౌడ్ ,శ్రీదేవి,కళాశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# తమిళిసై తో షర్మిల భేటీ

## - తనయుడి పెళ్లికి ఆహ్వానం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలిసి తన కుమారుడి పెళ్లికి ఆహ్వానించారు. ఈ నెల 18న షర్మిల తనయుడు రాజారెడ్డి, ప్రియల నిశ్చితార్థం, ఫిబ్రవరి 17వ తేదీన పెళ్లి జరగనున్నాయి. ఈ నేపథ్యంలో షర్మిల పలువురు ప్రముఖుల వద్దకు స్వయంగా వెళ్లి పెళ్లి పత్రికను అందిస్తున్నారు. ఇటీవల ఏపీ సీఎం జగన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలకు పత్రికను అందించారు. తాజాగా తెలంగాణ గవర్నర్ తమిళిసైని రాజ్ భవన్‌లో కలిసి కొడుకు పెళ్లి పత్రికను అందించి ఆహ్వానించారు. తన కొడుకు పెళ్లికి తప్పకుండా రావాలని కోరారు. అనంతరం ఇరువురు కాసేపు కూర్చొని మాట్లాడుకున్నారు.

# జల హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు విజయ్ కుటుంబ సభ్యులతో కలిసి జల హనుమాన్ దేవాలయంలో సత్యనారాయణ వ్రతం కార్యక్రమానికి ఆహ్వానం మేరకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి హాజరు కావడం జరిగింది. జలా హనుమాన్ దేవాలయంలో స్వామి వారిని దర్శించుకోని 51 కొబ్బరికాయలు కోట్టడం జరిగింది. అనంతరం భక్తుల కోరిక మేరకు ఆలయ ప్రాంగణంలో గల పాడుబడిన బావిని పూడ్చి వేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, శివంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చార్ల సందీప్, నర్సాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్, పెద్ద చింతకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్,యుత్ నాయకులు మణిదీప్, రాజు యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు శివప్రసాద్ గౌడ్, ఓబీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు చెందగొని మహేష్ గౌడ్, మోహన్ దాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజ్, రాములు యాదవ్, బిక్షపతి గౌడ్, తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గ భవాని సన్నిధిలో ఘనంగా మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పాపన్నపేట మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏడుపాయల శ్రీ వన దుర్గా మాత సన్నిధిలో బుధవారం నాడు ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా వన దుర్గామాత కు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేసి ఆయన నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో జీవించాలని, సుఖ సంతోషాలను ప్రసాదించాలని అమ్మవారిని మొక్కుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపన్నపేట ఎంపీపీ ప్రశాంత్ రెడ్డి ,, శ్రీకాంతప్ప, రమేష్ గుప్తా, గౌస్ పాషా, పార్శ నర్సింలు, నర్సింలు గౌడ్, బాబర్ పటేల్, దేవేందర్ రెడ్డి, దండెం దుర్గేష్, జనార్ధన్ రెడ్డి, నరేందర్ గౌడ్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి కీడు అంటున్న ఆచారాలను నమ్మకండి

## సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సంక్రాంతి కీడు అంటూ కొత్తకొత్త పుకార్లు వస్తున్నాయి. వీటన్నింటిని పుకార్లుగానే పరిగణించాలని పండితులు చెబుతున్నారు. గ్రామసర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ కొడుకు, అల్లుడు పేరుతో రకరకాల ప్రచారాలు సోషల్ మీడియాల్లో చక్కర్లు కొడుతున్నాయి.ఇలాంటి ప్రచారాలకు మీడియా సంస్థలు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవద్దని కొంరుకుటున్నారు. ఇప్పటికే ఒక్క కొడుకున్న మహిళలు 5 రకాల గాజులు తొడుక్కోవాలని ప్రచారం జరుగుతుండగా మరోపక్క ఇంకో కొత్త ఆచారం వెలుగులోకి వచ్చింది. ఒక్క అల్లుడు వున్న వారు ఆ అల్లుడు ని ఇంటికి పిలిపించుకొని ఆవు పాలతో కాళ్ళు కడిగి తులం బంగారం చేతిలో పెట్టాలని కొందరు ప్రచారం చేస్తుండడం గమనార్హం. ఎవరికీ ఎలాంటి కీడు రాలేదని అనవసరంగా గాబరాపడి ఈ పుకార్లకు వత్తాసు పలకొద్దని విద్యావేత్తలు అంటున్నారు అందువలన ఇలాంటి దుష్ప్రచారాలు నమ్మవద్దని గ్రామ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు .

# కలెక్టర్ ను సన్మానించిన జర్నలిస్ట్ భువన్ కుమార్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషాను బుధవారం నాడు మర్యాద పూర్వకంగా ఆయన ఛాంబర్ లో కలిసి ఘనంగా కండువాతో సన్మానించినట్లు,యూత్ ఐ కాన్ లీడర్,మెదక్ జర్నలిస్ట్ భువన్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను పరిషరించాలని కోరినట్లు వెల్లడించారు.ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన వెల్లడించారు.

# కొండగట్టు హుండీ లెక్కింపులో ఉద్యోగి చేతివాటం



జగిత్యాల(ప్రశ్న న్యూస్) కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపులో ఒప్పంద ఉద్యోగి చేతివాటం ప్రదర్శించడం చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపును బుధవారం ఆలయ కమిటీ సభ్యుల మధ్య నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయం కు సంబంధించిన ప్రసాదం తయారీలో ఒప్పంద ఉద్యోగ పని చేస్తున్న సదరు ఉద్యోగి రూ.10 వేల నగదును తస్కరించింది గుర్తించి పోలీసులకు అప్పగించారు. ఇదిలా ఉంటె భారీ భద్రత మధ్య నిర్వహించాల్సిన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు నిర్లక్ష్యంగా నిర్వహించడంపై కొండగట్టు ఆంజనేయ స్వామి వారి భక్తుల నుండి తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది.

## పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన పి. శ్రీనివాస్ జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, లభించిన పదోన్నతి ద్వారా ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించే విధంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్ పాల్గొన్నారు.

# పోలీస్ భద్రత పథకం కింద హెడ్ కానిస్టేబుల్ కు సహాయం



జగిత్యాల(ప్రశ్న న్యూస్) కొడిమ్యల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూరు కాబడిన 8,00,000/-రూపాయల చెక్కును ఆంజనేయులు భార్యకు అందజేయడం జరిగింది. ఆంజనేయులు కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి అమర్నాథ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నిక కోసం లేఖ


GOLI SRINIVAS
INCHARGE-CHAIRMAN
MUNICIPAL COUNCIL JAGTIAL

జగిత్యాల(ప్రశ్న న్యూస్)తనను ఇంచార్జ్ బాధ్యతలు నుండి తప్పించి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికలకు సంబంధించి చర్యలు చేపట్టాలని జగిత్యాల మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఒక వినతి పత్రం అందజేశారు.జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి తమ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైస్ చైర్మన్ గా ఉన్న తనను ఇంచార్జ్ చైర్మన్ గా గతేడాది 31-1- 2023 రోజున బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు.తాను బాధ్యతలు చేపట్టి దాదాపు ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఎన్నికల నియమావళి ప్రకారంగా చైర్మన్ ఎన్నిక కోసం తగిన చర్యలు తీసుకొని తనను యధావిధిగా వైస్ చైర్మన్ గా బాధ్యతలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ వైస్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన లేఖలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల వరకు తానే చైర్ పర్సన్ గా కొనసాగుతారని విస్తృతంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఆకస్మికంగా చైర్మన్ నియామకానికి సంబంధించి చర్యలు చేపట్టి వైస్ చైర్మన్ గా తన బాధ్యతలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఆకస్మికంగా ఇచ్చిన లేఖ ప్రస్తుతం ప్రాధాన్యతన సంతరించుకుంది.

## సైన్ బోర్డులు, ఫుట్ పాత్ ఆక్రమణలకు

# తొలగించిన అధికారులు

**హనుమకొండ** హనుమకొండ నగరంలోని కాళోజి జంక్షన్ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు పలు నాలాలపై షాపింగ్ మాల్ యజమానులు అక్రమంగా నిర్మించిన సైన్ బోర్డులను మునిసిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు బుధవారం తొలగించారు. ఫుట్ ఫత్ పై నిర్మించిన చిరు వ్యాపారస్తులకు దుకాణాలను తొలగించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న నాలాలపై సైన్ బోర్డులు నిర్మించడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల ప్రజల ఫిర్యాదు మేరకు సైన్ బోర్డులను తొలగిస్తున్నామని మున్సిపల్ అధికారులు వెల్లడించారు.

## పాతబస్తీలో జీహెచ్ఎంసి కమిషనర్ పర్యటన

**హైదరాబాద్** జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ బుధవారం ఓల్డ్ సిటీ లో పర్యటించారు. నాంపల్లి నియోజక వర్గం లో వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ తో కలిసి వివిధ పనులను పరిశీలించారు. శానిటేషన్, ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్, యస్ ఎన్ డి పి పనులను పరిశీలించారు. అఫూపూర్ కల్వర్టు, మల్లేపల్లి మహమూద్ హాస్పిటల్ , తాజ్ నగర్ డ్రైన్, జీబ్రా డ్రైన్ వర్క్ ,బల్కపూర్ నాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిపోయిన భూసేకరణ పనులను పూర్తి చేసి రిటైనింగ్ వాల్ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వెంకటేష్, యస్ సి రత్నాకర్, యస్ ఎన్ డి పి కిషన్, ఈ ఈ లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. .

# చంద్రబాబు పచ్చి మోసగాడు, జగన్ వెంటే నా ప్రయాణం

## - కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు



అమరావతి (ప్రశ్న న్యూస్) చంద్రబాబు మోసగాడని ప్రపంచం మొత్తానికి తెలుసు కానీ ఇంత పచ్చి మోసగాడని, దగా చేస్తాడని, కుటుంబాల మధ్య చిచ్చు పెడతాడని తెలియదంటూ విజయవాడ ఎంపీ కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డితో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన కేశినేని కీలక కామెంట్లు చేశారు. టీడీపీ సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించానని తెలిపిన కేశినేని రాజీనామా ఆమోదం పొందగానే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. చంద్రబాబు పచ్చి మోసగాడు, జగన్ ప్రజాపక్షపాతిగా అభివర్ణించిన నాని ఇప్పుడు జగన్‌తో ప్రయాణం చేయాలనుకుంటున్నట్లు వివరించారు. టీడీపీ కోసం, ప్రజల కోసం చాలా నిజాయితీగా కష్టపడ్డానని కేశినేని నాని తెలిపారు. తన సొంత వ్యాపారాల కంటే పార్టీనే ముఖ్యమని అనుకున్నట్టు వివరించారు. పార్టీ కోసం సొంత ఆస్తులు అమ్ముకున్నానని వ్యాపారాలు కూడా వదిలేశానన్నారు. తాను అమ్ముకున్న ఆస్తుల విలువ రెండు వేల కోట్లుగా పేర్కొన్నారు. బాబు పాదయాత్ర, స్థానిక సంస్థల ఎన్నికలను తన భుజాల మీద మోసినట్టు చెప్పుకొచ్చారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యునితో ప్రెస్ మీట్ పెట్టించి తనను తిట్టించారన్నారు. గొట్టం గాడు అన్న భరించానన్నారు. చెప్పుతో కొడతానని ఓ క్యారెక్టర్ లెస్ వ్యక్తి అన్నాడన్నారు. తనను ఎవరు ఎన్ని మాటలు అన్నా పార్టీ నుంచి మాత్రం ఎలాంటి మద్దతు రాలేదని చెప్పారు.నన్ను చాలా రకాలుగా అవమానించారని తన కుటుంబంలో చిచ్చు పెట్టారని కేశినేని నాని చెప్పుకొచ్చారు. తనను తన కుటుంబ సభ్యులతోనే కొట్టించాలని లోకేష్ ఎందుకు చూశారని కేశినేని ప్రశ్నించారు. తాను పార్టీలో ఉండటం ఇష్టంలేదంటే చెప్పండి వెళ్లిపోతా అని ఆరోజే చంద్రబాబును అడిగానని.. కానీ నువ్వు ఉండాల్సిందే అని చెప్పినట్టుగా పేర్కొన్నారు. టీడీపీలోనే ఉంటూ ఇంకా ఎన్ని అవమానాలు భరించాలన్నారు. ఇన్ని రోజులు ఎంత మంది చెప్పినా కూడా టీపీడీలోనే కొనసాగానని.. ఇక తనను ఇంతా అవమానించిన వారితో కలిసి పని చేయలేనని బయటకు వచ్చేస్తున్నట్టు వివరించారు.విజయవాడ అంటే నాకు ప్రాణం ఏమైనా చేస్తానని కేశినేని నాని తెలిపారు. విజయవాడ కోసం ఇప్పటికే చాలా చేశా ఇంకా చేస్తానని తెలిపారు. పాజహాన్ తాజ్ మహల్ కట్టాడు తాను అమరావతి కట్టాను అని చంద్రబాబు చెప్పుకుంటారని, కానీ విజయవాడ రియాలిటీ అమరావతి ఓ కల అంటూ నాని తెలిపారు. తన విషయంలో టీడీపీ ప్రోటోకాల్ విస్మరించిందని ఆరోపించారు. ఎంపీగా తాను సీఎం కార్యక్రమాలకు హాజరు కావాలని కానీ తనను చంద్రబాబు హాజరుకానివ్వలేదని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ జిల్లాలో టీడీపీ 60 శాతం ఖాళీ కాబోతోందని తెలిపారు. తాను అప్పట్లో చంద్రబాబును టికెట్ అడగలేదని ఇప్పుడు జగన్‌ను కూడా టికెట్ అడగనని తెలిపారు. జగన్ ఏం చేయమంటే అది చేస్తానని కేశినేని నాని తెలిపారు.

# సర్వే సంగీతను సన్మానించిన జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ

- రెవెన్యూపై అత్యంత పట్టున్న మహిళా ఐఏఎస్ అధికారిని సర్వే సంగీత
- సంగీతపై బహుళ విశ్వాసంతో సీఎం జాయింట్ సెక్రెటరీగా నియమించారు
- మహిళా అధికారులకు ఉన్నత స్థానాలు కల్పించుటలో పెద్దపీట వేసిన రేవంత్ ప్రభుత్వం
- ఏరికోరి ఉన్నత అధికారులకు సముచిత స్థానం కల్పించారు
- ప్రభుత్వ పటిష్టతకు అద్దంపడుతున్న మహిళా అధికారుల నియామకం
- సీఎం జాయింట్ సెక్రెటరీ సర్వే సంగీతపై అపారమైన అభిమానం చాటుకున్న జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బుధవారం సీఎం జాయింట్ సెక్రటరీ సర్వే సంగితను మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపిన జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ స్పందిస్తూ అన్ని రకాల అనుభవం అత్యంత పరిజ్ఞానం కలిగిన మహిళా ఉన్నతాధికారులను ప్రభుత్వంలోని ముఖ్యమైన శాఖలో నియమించుకుని రేవంత్ ప్రభుత్వం ప్రజలకు చేరువైందని బరిగెల శివ పేర్కొన్నారు.

# 13 దేశాల ప్రతినిధులకు సీఎం రేవంత్ ఆతిథ్యం

## - కుతుబ్ షాహీ టూంబ్స్ వద్ద ఆతిథ్యం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 13 దేశాల ప్రతినిధులకు ఆతిథ్యం ఇచ్చారు. అమెరికా, ఇరాన్, తుర్కియే, యూఏఈ, యూకే, జపాన్, థాయిలాండ్, జర్మనీ, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, ఫిన్లాండ్ దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. బుధవారం రాత్రి హైదరాబాద్ లోని కుతుబ్ షాహీ టూంబ్ ల వద్ద 13 దేశాల ప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలుకుతూ తమ ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు.

అభయహస్తం కింద అన్ని వర్గాల అభ్యున్నతికి నూతనంగా ఏర్పాటు అయిన తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర సమర యోధులు మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ తదితర నేతల ఆశయాలను, మాజీ ప్రధాని ఇందిరా గాంధీని స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, పారదర్శకత్వంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఆరు హామీలతో సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవిస్తుందని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. యువత భవిష్యత్తుకు, పారిశ్రామిక అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించిన ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయా దేశాలకు విజ్ఞప్తి చేశారు. అన్ని దేశాలలో సత్సంబంధాలు కొనసాగించటానికి తమ ప్రభుత్వం చిత్త శుద్ధితో ప్రయత్నిస్తుందని తెలిపారు. తెలంగాణను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు ముందుకు రావాలని కోరారు. అందుకు తగిన సూచనలు చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దామోదర రాజనర్సింహా, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జయేష్ రంజన్, హైదరాబాద్ రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ స్నేహజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహేశ్వరం డిసిపిని కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ

- డీసీపీ సునీత రెడ్డికి జై భీమ్ చిహ్నంతో అభినందనలు తెలిపిన చైర్మన్.
- మహేశ్వరం మారుమోగెల విధులు నిర్వహించగల సమర్థవంతమైన మహిళా అధికారి సునీత రెడ్డి.
- రాచకొండకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టగల మహేశ్వరం మహిళా డిసిపి సునీత రెడ్డి.
- డిసిపి సునీత రెడ్డిపై తన అభిమానం తెలుపుకున్న జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ.




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహేశ్వరం డీసీపీగా బాధ్యతలు చేపట్టిన మహిళా పోలీస్ ఉన్నతాధికారి సునీత రెడ్డిని జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ డిసిపి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి జై భీమ్ మహనీయులు చిత్రపటం తోపాటు చిరు సన్మానం చేసారు. ఈ సందర్భంగా బరిగెల శివ స్పందిస్తూ మహిళా పోలీస్ ఉన్నతాధికారులు పోలీస్ వీధుల్లో పట్టున్న అధికారినిగా సునీత రెడ్డికి అపారమైన అనుభవముందని బరిగెల శివ పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్కు మహేశ్వరం ప్రాధాన్యత ఐతే మహేశ్వరంకు డిసిపి సునీత రెడ్డి అత్యంత ప్రాధాన్యతగా నిలిచిపోయే సేవలు అందించగల సమర్థవంతురాలని జై భీమ్ సంస్థల చైర్మన్ బరిగెల శివ మహేశ్వరం డిసిపి సునీత రెడ్డిని కొనియాడారు.

# మహిళా మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఏర్పాటు

## - పత్రాలను అందజేసిన జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్



**మంథని** మంథని మండలం విలోచవరం గ్రామంలో 35 మంది సభ్యులతో కూడిన మహిళ మత్స్యపారిశ్రామిక సంఘం ను ఏర్పాటు చేశారు. ఈ సంఘానికి చీఫ్ ప్రమోటర్ గా జునుగరి శ్రుతి ని నియమించారు. నూతన మహిళా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం పత్రాలను మహిళా సభ్యులకు పెద్దపల్లి జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ బుధవారం విలోచవరం గ్రామంలో అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా డైరెక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ మంథని మండలంలోని ప్రతి గ్రామంలో మహిళలు ముందుకు వచ్చి మహిళ మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాలని, మన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఈ మహిళ మత్స్యశాఖ సంఘాలకు సహాయ సహకారాలు అందించాలని అలాగే ఈ విలోచవరం మహిళ సొసైటీ ఏర్పాటు కు సహకరించిన
పెద్దపల్లి డీఎఫ్ఓ అధికారి భాస్కర్ కు, కృషి చేసిన విలోచవరం మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు జునుగరి బాపు కు, సర్పంచ్ బండ రమేష్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా డైరెక్టర్ క్రాంతి కుమార్ ను మహిళా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు నరెడ్ల బొంద్యాలు, కార్యదర్శి జునుగరి రాజయ్య, ఉపసర్పంచ్ తూడ్ల అంజన్న తో పాటు మహిళ మత్స్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంగళహారతులతో అయోధ్య రామయ్య అక్షింతల శోభయాత్ర

## - గాంధీచౌక్ లో ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ



**మంథని** మంగళహారతులతో అయోధ్య రామయ్య అక్షింతల శోభయాత్ర బుధవారం మంథని పట్టణంలోని గాంధీ చౌక్ ప్రాంతానికి చేరుకున్నాయి. పట్టణంలోని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయనీ నుండి మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలను మంగళ వాయిద్యాలతో పట్టణ పురావీధుల గుండా శోభయాత్ర ద్వారా గాంధీ చౌక్ కు తీసుక వచ్చి ఇంటిటికి పంపిణి చేశారు. గాంధీ చౌక్ తో పాటు పద్మశాలి వీధికి చెందిన వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రామ నామస్మరణతో పట్టణంలో శోభ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ప్రవల్లిక, గాంధీ చౌక్ చెందిన సభ్యులు కొమురోజు చంద్రమోహన్, పెండ్యాల రామ్ కుమార్, సిరిపురం రమేష్, గుడిమల్ల కుమార్, ఒల్లాల వెంకన్న, లింగం నారాయణ, కొమురోజు మధుకర్, కొమురోజు వేణు, రాపర్తి సంతోష్, బండారి రాజేష్, పద్మశాలి వాడకు చెందిన నాయకులు సభ్యులు పెంటరీ రాజు, నాగుల రాజు, పెండెం నరేందర్, గజెల్లి శ్రీనివాస్, కూర కోటేష్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, రాజమౌళి గౌడ్, గర్రెపల్లి వెంకన్న, నరేందర్ రెడ్డి, కనుకుంట్ల స్వామి తో పాటు మహిళలు రేపాల ఉమాదేవి,కూర విజయ,తిరుమల తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# 1000 తగ్గిన బంగారం

**ముంబై, జనవరి :** బంగారం ధరలు మరోసారి తగ్గాయి. గత వారం రోజుల నుంచి ధరలు కొనుగోలుదారులకు అనుకూలంగానే ఉంటున్నాయి. ఆరు రోజుల్లో మొత్తం రూ.950 వరకు బంగారం ధరలు తగ్గాయి. అలాగే వెండి ధరలు కూడా తగ్గడం కొనుగోలుదారులకు ఊరట నిస్తోంది. దేశీయంగా బంగారం, వెండి ధరలు ఏవిధంగా ఉన్నాయో చూద్దాం..బులియన్ మార్కెట్ ప్రకారం.. జనవరి 9న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,800గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ.63,050 గా ఉంది. జనవరి 8న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.58,000తో విక్రయించారు. సోమవారంతో పోలిస్తే మంగళవారం బంగారం ధరలు రూ. 200 మేర తగ్గాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,950 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.63,200గా నమోదైంది. ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.57,800 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ.63,050 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.58,300 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.63,600తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.57,800 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.63,050తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.57,800తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.63,050తో విక్రయిస్తున్నారు.

## గెలిచిన, ఓడిన సోమిరెడ్డి

# జీవితం సర్వేపల్లికే అంకితం

**- రానున్న ఎన్నికల్లో సోమిరెడ్డి చేతిలో కాకాణి ఓటమిని తథ్యం**

**- వెంకటాచలం మండల టిడిపి అధ్యక్షులు రాజా యాదవ్**

**నెల్లూరు** నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం,తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోటీపై సోషల్ మీడియా వేదికగా మంత్రి కాకాణి చేస్తున్నఅబద్ధపు ప్రచారాన్ని బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ స్పష్టత ఇచ్చారు.సర్వేపల్లి నియోజకవర్గం నుండి టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా సోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి పోటీ చేయడం తథ్యం అని అన్నారుసోమిరెడ్డి గెలుపును ఎవరు అడ్డుకోలేరని ఇది జగమెరిన సత్యం అన్నారు.అబద్ధపు ప్రచారాలు చేసుకోవడమే కాకాణి సిద్ధాంతం అని అన్నారు.కాకాణి వల్ల సర్వేపల్లినియోజకవర్గం గత 10ఏళ్ల నుండి అన్ని రంగాల్లో పూర్తిగా సర్వనాశనమైందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, సర్వేపల్లికి నూతన పరిశ్రమలు రావాలన్నా, యువతకు ఉద్యోగ అవకాశాలుకల్పించాలన్న, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్న ఒక సోమిరెడ్డి తోనే సాధ్యం అన్నారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి గెలవడం తథ్యం కాబట్టే ఓ వైపు వైసీపీ నాయకులకు, మరో వైపు మంత్రి కాకాణిభయం పట్టుకుందన్నారు.కాకాని, అతని అనుచరులు ఓటమి భయంతోనే సోషల్ మీడియా వేదికగా సోమిరెడ్డికి సర్వేపల్లి సీటు లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తన ఆవేదన వ్యక్తపరిచారు.ఎవరెన్ని తప్పుడుప్రచారాలు చేసినా ,ముమ్మాటికి సర్వేపల్లి నుండే సోమిరెడ్డి పోటీ చేయడం తప్పదన్నారు.కాకాణి, అతని అనుచరులు సోమిరెడ్డిపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను సర్వేపల్లి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.సర్వేపల్లిలోకాకాణికి ఓటమి భయం పట్టుకుందని,దాంతోనే కాకాణి మరొక నియోజకవర్గము నుండి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని బహిరంగంగానే కాకాణి అనుచరులే చెప్పుకుంటూ చెవులు కొరుక్కుంటున్నారన్నారు. ఆవు పొలంలో మేస్తే దూడ గట్టున మేస్తుందా, అన్న చందనముగా కాకాణి వ్యవహార శైలి తయారైపోయిందంటున్న సర్వేపల్లి వైసీపీ నాయకులు అని ఎద్దేవా చేశారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏమో ఇసుక, కొండలు,తిప్పలు, గ్రావెల్, మట్టి, బూడిద, క్వాజ్, కాకాణి టోల్ టాక్స్, ప్రభుత్వ భూములను కొల్లగొట్టగా, అతని అనుచరులు గ్రావెల్, మట్టి, యూరియా, సిమెంట్, స్టీల్, విత్తనాలు, గోతాలు, జగనన్న లేఅవుట్ లలోఇష్టానుసారంగా ప్లాట్లు అమ్ముకొని, లేఅవుట్ల లెవలింగ్ పేరుట కుంభకోణాలు చేసుకొని యదేచ్ఛగా భారీగానే దోచేసుకున్నారని ఆరోపించారు.కొత్తగా జగనన్న ఇల్లు కట్టకుండానే బిల్లులు, పాత ఇళ్లకు బిల్లులు ఇలాచెప్పుకుంటూ పోతే లెక్కకు మించిన కుంభకోణాలు చేసి చివరకు సర్వేపల్లినే అవినీతిమయంగా చేశారని తెలిపారు.సర్వేపల్లిలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతి, అక్రమాల చిట్టా ఎంత చెప్పినా తక్కువే,ఒక్క మాటలోచెప్పాలంటే లెక్కకు మించినంతా అని అన్నారు.అందుకే కాకాణి సర్వేపల్లిలో పోటీ చేస్తే డిపాజిట్లు కూడా రావని భయం పట్టుకుందన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి, సర్వేపల్లినియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నిక్కుదల రమేష్, పఠాన్ ఖయ్యూమ్ ఖాన్, బధనాదం ఆంథోని,షేక్ సత్తార్ సాహెబ్, సంది రమణయ్య, ఆత్మకూరు ఆదిశేషయ్య, ఆస్తోటి నాగరాజు, బాణాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారులను

# తయారు చేయడమే సీఎం జగన్ లక్ష్యం

**- ఆడుదాం ఆంధ్రా''లో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ**



**తాడేపల్లిగూడెం :** జాతీయస్థాయిలో క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రికొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్, ఫైర్ స్టేషన్,తాలూకా ఆఫీస్ సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ కి చేరుకుంది. అక్కడ పట్టణస్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీలను మంత్రి కొట్టు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూగ్రామ, వార్డు సచివాలయం స్థాయి నుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం దోహదపడుతుందన్నారు. వివిధ క్రీడాంశాలలో మన రాష్ట్రం కూడా జాతీయస్థాయిలో రాణించేలాముఖ్యమంత్రి జగన్ దీనికి రూపకల్పన చేశారన్నారు. మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు జాతీయస్థాయిలో ఆడేలా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సచివాలయం స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 45 రోజులపాటుజరిగే ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో లక్షలాది మంది యువత పాల్గొంటున్నారన్నారు. వారి నుంచి నైపుణ్యం కలిగిన క్రీడాకారులను వెలికి తీసి వారికి సాన పట్టి క్రీడారంగంలో వజ్రాలుగా తయారు చేయడంజరుగుతుందన్నారు. తద్వారా మన రాష్ట్రం నుంచి జాతీయస్థాయి క్రీడాకారులు తయారయ్యేందుకు అవకాశం కలుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగవాతావరణంలో ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీలు జరిగేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని రూపకల్పన చేశారన్నారు. తాడేపల్లిగూడెంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన అన్ని చర్యలుతీసుకుంటున్నామన్నారు. 12 ఎకరాల స్థలంలో క్రికెట్ గ్రౌండ్ ను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని పాఠశాలలు, కళాశాలలో ఆట స్థలాలు అభివృద్ధి చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. స్థానికజిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో 15 లక్షల రూపాయలు వ్యయంతో బాస్కెట్బాల్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామాగ్రిని తన సొంత డబ్బులతో సమకూర్చేందుకు తానుఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని మంత్రి కొట్టు ప్రకటించారు. ముఖ్యమంత్రి జగన్ ఆలోచనలన్నీ అందరిలోనూ స్ఫూర్తిని రగిలించే లాగా ఉంటాయని దానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమమే ఉదాహరణగా పేర్కొన్నారు. క్రీడలుప్రతి ఒక్కరిలోనూ జాతీయ స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు.

పోరాట పటిమతో ఆడుతున్న క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించవలసిన అవసరం మనపై ఉందన్నారు. పిల్లలు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అప్పుడే వారికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ప్రతి సంవత్సరం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు జరుగుతాయని డిప్యూటీ సీఎంకొట్టు సత్యనారాయణ ప్రకటించారు. "ఆడుదాం ఆంధ్ర... గెలుద్దాం ఆంధ్ర...." అనే నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ కార్యక్రమం నిర్వాహకులుగావ్యవహరించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు క్రీడాకారులను పరిచయం చేసుకుని కబడ్డీ, వాలీబాల్ ఆటలు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కే.చెన్నయ్య , డిఎస్పి శరత్ రాజ్ కుమార్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ తెన్నేటి జగ్జీవన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొద్దుసాయిబాబా, సగర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కర్నాటి కన్నయ్య, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్ధన్ రావు, వైకాపా జిల్లా కార్యదర్శి దెంతకుర్తి లీలావతి, నియోజకవర్గమహిళా కన్వీనర్ తాడిపర్తి రజిని, మాజీ కౌన్సిలర్లు సింగం సుబ్బారావు, పచ్చమట్ల సావిత్రి, పైబోయిన వైదేహి, వార్డ్ ఇన్చార్జిలు షఫీ, కోడె సత్య శ్రీనివాస్, ఆరిమిల్లి రవి, బొద్దాని శ్రీనివాస్, పెంటపాడు వైకాపా ప్రెసిడెంట్కే.శివ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం - ఆంధ్ర క్రీడా పోటీలను

# ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీదేవి

**- మండల స్థాయి కబడ్డీ మరియు ఖోఖో పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బుధవారం రోజున నిర్వహించిన మండల స్థాయి ఆడుదాం – ఆంధ్ర క్రీడా పోటీలను పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మండల స్థాయి కబడ్డీ మరియు ఖోఖో పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులందరూ మానసికఉల్లాసం కోసం నిర్వహించే క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే తెలియజేశారు.మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడలను వెలికితీసిమండల,నియోజకవర్గ,జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ఎంతో గొప్పగా క్రీడాకారులు రాణించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సావిత్రి,ఎంఈఓ రామా వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్లు చందు నాయక్,పాండురంగారాజు,సర్పంచ్ రవి,వైసీపీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి,మండల కన్వీనర్ జిల్లా నాగేష్,మండల సచివాలయాల కన్వీనర్ హనుమంతు,తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజునాయక్,మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# యద్దనపూడి స్మారక అవార్డ్

**- ఎంట్రీలకు ఆహ్వానం**

**తాడేపల్లిగూడెం** సుప్రసిద్ధ సంఘ సేవకులు, ప్రముఖ పాత్రికేయులు "యద్దనపూడి సూర్యనారాయణ మూర్తి స్మారక ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు- 2024" కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు అవార్డ్ ఎంపిక కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.2023 జనవరి1 నుండి డిసెంబర్ 31 వరకూ సంవత్సరంలో ప్రచురితమైన ప్రత్యేక వార్తా కథనాలు, విశ్లేషణా వ్యాసాలు , మానవీయ కథనాలు , ఎంట్రీలుగా పంపవచ్చు. ఆయా కథనాల ఫోటో కాపీలను, కవరింగ్ లెటర్ తో జనవరి 25 వ తేదీ లోగా అవార్డు కమిటీ కన్వీనర్ డి. సోమసుందర్ , 1-34-25, కడకట్ల రోడ్, తాడేపల్లిగూడెం , 534 101, పశ్చిమగోదావరి జిల్లా , చిరునామాకు పోస్టులో గానీ, కొరియర్ ద్వారా గానీ పంపవచ్చునీ , స్వయంగా వచ్చి కూడా అందచేయవచ్చునని ఆ ప్రకటనలో కమిటీ తెలిపింది.పాత్రికేయుడు ఏడాది పొడవునా చేసిన కృషిని, వివిధ వృత్తి ప్రమాణాలను , దృష్టిలో పెట్టుకొని అవార్డు గ్రహితను ఎంపిక చేయడం జరుగుతుందని కమిటీ తెలిపింది.
ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో పనిచేసే పాత్రికేయులు ఎవరైనా ఎంట్రీలను పంపవచ్చని ఆ ప్రకటనలో వెల్లడించారు. యద్దనపూడి సూర్యనారాయణమూర్తి వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 31 న తాడేపల్లిగూడెంలో ఏర్పాటుచేసే కార్యక్రమంలో అవార్డు ప్రదానం జరుగుతుందని, పురస్కార గ్రహీత కు రూ.5,116లు నగదు, జ్ఞాపిక, శాలువాతో , నూతన వస్త్రాలతో సత్కరిస్తారని కమిటీ ఆ ప్రకటనలో తెలిపింది.ఇంకా వివరాలు కావాల్సిన వారు 98660 74026 ఫోన్ నంబరులో కన్వీనర్ ను సంప్రదించ వచ్చునని ఆ ప్రకటనలో తెలిపింది.

## రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు

# కావాలిపై విశ్లేషించిన సన్నపురెడ్డి



**నెల్లూరు** ఆంధ్రప్రదేశ్కు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అనే అంశంపై వైకాపా నాయకులు సన్నపురెడ్డి పెంచల రెడ్డి నెల్లూరు నగరంలోని స్థానిక రేపాల వారి వీధిలో ఉన్న తన కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు తీయిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా పరిపాలనలోకి రావాల్సిన అవసరం ఎంతైనా రానున్న ఎన్నికలలో ప్రజాబలంతో, అత్యధిక మెజారిటీతో మరోసారి జగన్ ప్రభుత్వం ఖాయం అని అన్నారు.అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి తప్పనిసరిగా రావాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే కాకుండా భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.అంగన్వాడీలు, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలోనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కొంతమంది కార్మికులను రెచ్చగొట్టి ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారని ,ఇకనైనా అంగన్వాడీలు, పారిశుద్ధ్య కార్మికులు వాస్తవాలు తెలుసుకొని తమ తమ విధులు నిర్వహించాలని సూచించారు. వై నాట్ 175 అదేవిధంగా రానున్న ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా ప్రభుత్వం మరోసారి విజయం సాధించనుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ప్రతిపక్షాల విమర్శనాత్మక ధోరణికి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో మరోసారి వైకాపా పాలన వచ్చేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో అధ్యయనోత్సవాలు ప్రారంభం



**తిరుపతి** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో బుధవారం అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగనున్నాయి.ప్రతి ఏడాదీ ఆలయంలో అధ్యయనోత్సవాల సందర్భంగా దివ్యప్రబంధాన్ని పారాయణం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో సేవాకాలం నిర్వహించారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారిని, సేనాధిపతివారిని, ఆళ్వార్లను వేంచేపు చేస్తారు. వారి సమక్షంలో దివ్యప్రబంధాన్ని పారాయణం చేస్తారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా జనవరి 20న చిన్నశాత్తుమొర, జనవరి 26న ప్రణయ కలహోత్సవం, జనవరి 30న పెద్దశాత్తుమొర నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్లు నారాయణ, మోహన్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ, ధనుంజయ పాల్గొన్నారు.

## అంబేద్కర్అంబేద్కర్ విగ్రహాన్ని

# ఆవిష్కరించే అర్హత జగన్ కు లేదు

**- రాష్ట్రంలో అంబేద్కర్ పాలన కాదు రాజారెడ్డి పాలన సాగుతోంది**

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు**




**నంద్యాల** రాజధాని అమరావతిలో ఈనెల 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఊరూరా వైకాపా నాయకులు సమావేశాలు ఏర్పాటు చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సమాయత్తం చేయడం సిగ్గుచేటని, రాష్ట్రంలో అంబేద్కర్ పాలన కాకుండా రాజారెడ్డి పాలన నడుస్తోందని, అటువంటి సమయంలో ఎలా అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ ఆవిష్కరిస్తారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రశ్నించారు. నంద్యాల జిల్లా సిపిఐ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయని వైనాట్ 175 అన్న జగన్ నేడు గెలుపు గుర్రాల కోసం అంటూ ఎమ్మెల్యేలను మారుస్తూ ఐప్యాక్ టీం సలహాతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఎమ్మెల్యేలను మారుస్తూ ఉద్యోగులను బదిలీ చేసినట్లు ప్రజా ప్రతినిధులను మార్చడం జగన్ కే చెల్లిందన్నారు. మార్చాల్సింది ఆయన ఎమ్మెల్యేలను కాదని జగన్ నే మార్చాలని, రాష్ట్రాన్ని పాలిస్తున్నది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాదని, జగన్ ముఠా అని,ఈ ముఠాలో సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయి రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జగన్మోహన్ రెడ్డి సభ్యులని ఈ ముఠా రాష్ట్రాన్ని దోచేస్తుందని, ప్రజలను మోసగించి ప్రజా వేదిక కూల్చివేయడం, ఇసుక అమ్మకాలపై నిషేధం విధించి జేపీ అనే ప్రైవేట్ సంస్థతో ఒప్పందం చేసుకొని కోట్లాది రూపాయలను ఇసుక అమ్మకాల ద్వారా కొల్లాగొట్టి జేబులు నింపుకోవడం, మద్యం మాఫియాగా ఏర్పడి చీఫ్ లిక్కర్ ను పేద, మధ్యతరగతి ప్రజలకు అంటగట్టి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆరోపించారు. సిపిఐ పార్టీగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రధాన ప్రతిపక్షంగా కమ్యూనిస్టు పార్టీ బలంగా పోరాడుతోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి 52 రోజులు బెయిల్ రాకుండా జైలులో వేశారని, ఆర్టికల్ 17 వర్తిస్తుందా లేదా అనే అంశంపై తీర్పు రాకుండా నాన్చుడు ధోరణిలో ఉండడం వెనుక ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. బిల్కిస్ భాను కేసులో సుప్రీంకోర్టు దోషులను తప్పు పట్టిందని, ఇందుకు గుజరాత్ ముఖ్యమంత్రి, దేశ ప్రధాని రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
**కాల్ మనీ వల్ల మునిసిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగి చనిపోవడం బాధాకరం :** నంద్యాలలో అధిక వడ్డీల వల్ల ఈరోజు మున్సిపల్ ఉద్యోగి రమేష్ చనిపోవడం బాధాకరమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కాంటాక్ట్ ఉద్యోగి అయిన హరికృష్ణ అధిక వడ్డీలకు వైకాపాకు చెందిన ట్టిన మాజీ కౌన్సిలర్ కన్నమ్మ వద్ద డబ్బులు తీసుకొని చెల్లించలేక వారి బెదిరింపుల వల్ల నేడు రైల్వే స్టేషన్ ట్రాక్ వద్ద ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, ఇటువంటి కాల్ మని రాకెట్ నడుపుతున్న వారికి, వారి వెనుక ఉండి అండదండలు అందిస్తున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**సికింద్రాబాద్** వి ఆర్ మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఓల్డ్ బోయిన్ పల్లి అంజయ్య నగర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా టి.పి.సి.సి కార్య దర్శి దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వి ఆర్ ఆసుపత్రి ఎం.డి.నందకిశోర్ మాట్లాడుతూ..కార్పొరేట్ వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యం తో బస్తీ ప్రజలకు,ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాలు దోహదపడుతాయని,వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా బిపి,షుగర్, డెంటల్,రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ ఎం.డి.జనరల్ మెడిసన్, డాక్టర్ శ్రావణి ఎం.డి.ఎస్.డెంటల్ సర్జన్,డాక్టర్ రచన తో పాటు వైద్యసిబ్బంది జుల,మధురరాణి,ఖతీజ,అఫ్రీన్,సమీక్ష, అంబిక,కళ్యాణ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జయ.. జయహో... కోడెల...

**- ప్రారంభమైన యువనేత డాక్టర్ కోడెల శివరాం ర్యాలీ..**



**సత్తెనపల్లి** స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాలు కొనసాగింపే లక్ష్యంగా ఇంటింటికి మా కోడెల కార్యక్రమానికి సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు యువత నాయకులు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ల రెట్టించిన ఉత్సాహంతో ముప్పాళ్ల మండలం రామకృష్ణాపురం గ్రామం లో కార్యక్రమం ప్రారంభించారు . "శివరామన్న" నాయకత్వం వర్ధిల్లాలి... జై.. కోడెల.. జోహార్.. కోడెల.. మీ వెంటే మేముంటాం.. శివరామన్న.. అంటూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# డా. బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా జిల్లా కలెక్టరేట్ లో సామాజిక సమతా సంకల్ప ఛాయా చిత్ర ప్రదర్శన

**తిరుపతి** సామాజిక సమతా సంకల్ప స్ఫూర్తిగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఛాయా చిత్ర ప్రదర్శనను తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ బుధవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ ఆవరణ నందు డి ఆర్ ఓ పెంచల కిషోర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య లతో కలిసి ప్రారంభించారు. ఛాయా చిత్ర ప్రదర్శన ప్రారంభానికి ముందు జెసి గారు డా. బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఈ నెల 19 న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో దాదాపు రూ. 400 కోట్లతో 20 ఎకరాలలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో సామాజిక సమతా సంకల్ప (జన్ భాగీదారీ) కార్యక్రమాలను జిల్లాలో ఈ నెల జనవరి 4 నుండి 19 వరకు వివిధ కార్యక్రమాల నిర్వహణ కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు షెడ్యూల్ ఏర్పాటు చేసుకుని తదనుగుణంగా జిల్లాలో చేపడుతున్నామని అందులో భాగంగా జిల్లా ప్రధాన కేంద్రంలో అంబేద్కర్ గారి స్ఫూర్తి దాయక ఛాయా చిత్ర ప్రదర్శన నేడు ప్రారంభించుకోవడం జరిగిందనీ, డా. బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని, మన దేశానికి మార్గదర్శకులు అని, వారి జీవితం చిరస్మరణీయమని తెలిపారు. అంబేద్కర్ మార్గదర్శకాలు సర్వత్రా అనుసరణీయమని కొనియాడారు. ఈ ఛాయా చిత్ర ప్రదర్శన ఈ నెల 19 వరకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే షెడ్యూల్ మేరకు జిల్లాలో సామాజిక సమతా సంకల్ప కార్యక్రమాలను అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ జయరాములు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, డివిజనల్ పౌర సంబంధాల అధికారిని ఈశ్వరమ్మ, ఆడియో విజువల్ సూపర్వైజర్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేతగా కేసీఆరే

గెల్చుకోకపోతే పార్టీ క్యాడర్ దిక్కులు చూసే అవకాశం ఉంది. ఎందుకంటే రెండు జాతీయ పార్టీలు బీఆర్ఎస్ ను బలహీనం చేసి తాము మరింత బలపడాలని గట్టిగా అనుకుంటున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలితే బలమైన నాయకత్వం ఎదురుగా ఉందని భయపడాల్సిన పని లేదని భరోసా కల్పించాల్సి ఉంటుంది. ఆ భరోసా కేసీఆర్ వల్లే వస్తుందన్న అభిప్రాయం బలంగా ఉండటంతో బీఆర్ఎస్ వ్యూహకర్తలు పూర్తిగా వ్యూహం మార్చుకుని కేసీఆర్ మళ్లీ రాష్ట్ర రాజకీయాల నుంచి ప్రారంబించాలన్న ఆలోచన చేస్తున్నారని అంటున్నారు.

### రేవంత్‌తో ముఖాముఖి పోరుకు కేసీఆర్ రెడీ.?

రేవంత్ రెడ్డిని కేసీఆర్ సీఎంగా ఉన్నంత కాలంగా గుర్తించేందుకు ఇష్టపడలేదు. ఆయన పేరు కూడా పలికేవారు కాదు. కానీ రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యారు. కేసీఆర్ ప్రతిపక్ష నేత అయ్యారు. ప్రజాస్వామ్యం, రాజకీయాల్లో ఉంటే ప్రత్యేకత అదే. ఇప్పుడు పాత్రలు రివర్స్ అయ్యాయి. మళ్లీ రాజకీయంగా పుంజుకోవాలంటే రేవంత్ రెడ్డిపై పోరాడి ప్రజల అభిమానాన్ని మళ్లీ పొందడమే మార్గం. ఆ మార్గాన్ని కేటీఆర్ కు అప్పగించడం కన్నా తానే తీసుకుంటనే ఎక్కువ ప్రబావం ఉంటుందని కేసీఆర్ నమ్ముతున్నారని అనుకోవచ్చు. ఇదే వ్యూహంలో ఉంటే తెలంగాణ రాజకయం ముందు ముందు కేసీఆర్ వర్సెస్ రేవంత్ అన్నట్లుగా జోరుగా సాగే అవకాశం ఉంది.

# పాతికేళ్లలో దేశ రూపురేఖలే మార్చేస్తాం

ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో ప్రధాని మోదీ మరి కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ కాస్త అటు ఇటుగా అయినప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా ఉందని తేల్చి చెప్పారు. గత పదేళ్లలో తాము తీసుకున్న నిర్ణయాలే అందుకు కారణమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు ఎలా ఉన్నాయో మనం చూస్తూనే ఉన్నాం. ఇలాంటి కఠిన సమయంలోనూ భారత్ స్థిరంగా నిలబడగలిగింది. పదేళ్లలో మేం చేసిన సంస్కరణలే ఇందుకు కారణం. ఈ సంస్కరణలన్నీ దేశ ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచాయి. ఇంత పోటీని తట్టుకుని నిలబడేలా చేశాయి. స్థిరత్వానికి భారత్ మారుపేరుగా ఉంది. విశ్వమిత్రగా మన దేశం దూసుకుపోతోందన్నారు ప్రధాని.

# చంద్రబాబుకు బిగ్ రిలీఫ్

రోడ్డు కేసు, మద్యం కేసు, ఇసుక కేసు ఇలా పలు కేసుల్లో సీఐడీ వరుసగా కేసులు నమోదు చేసింది. ఈ మూడు కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మొదట మధ్యంతర బెయిల్ పొందిన చంద్రబాబుకు ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ కూడా మంజూరు చేసింది ఏపీ హైకోర్టు ఇక, ఐఆర్ఆర్, మద్యం కేసు, ఇసుక కేసుల్లో చంద్రబాబుపై సీఐడీ కేసులు నమోదు చేయగా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుల్లో విచారణ పూర్తి చేసి తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై గతంలో హైకోర్టు విచారణ జరిపి తిరస్కరించింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని చెప్పింది. దీనిపై సుప్రీంకోర్టులో చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. అయితే క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇవవాల్సి ఉన్నందున విచారణ జరగడం లేదు. కానీ ఆ కేసులో అరెస్టులు చేయవద్దని స్పష్టం చేసింది. సీఐడీ తనపై నమోదు చేసిన కేసులు పూర్తిగా కుట్ర పూరితమని ఒక్క సాక్ష్యం లేకండా తప్పుడు ఆరోపణతో కేసులు నమోదు చేశారని చంద్రబాబు ఆరోపిస్తున్నారు. తనపై కేసులు నమోదు చేయాలంటే ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాలని తనకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందని.. చంద్రబాబు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. సుదీర్ఘ వాదనలు జరిగిన తర్వాత క్వాష్ పిటిషన్ పై తీర్పును సుప్రీం కోర్టు రిజర్వ్ చేసింది. చంద్రబాబు తరఫున సీనియర్ అడ్వకేట్ హరీశ్ సాల్వే, ఏపీ సర్కార్ తరఫున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. అక్టోబర్ 18వ తేదీన ఈ క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వ్ చేశారు. ఇంత కాలం తీర్పు వెల్లడించలేదు. ఎప్పుడు వెల్లడిస్తారో స్పష్టత లేదు.ఈ లోపు చంద్రబాబుకు హైకోర్టులో ఊరట లభించింది.

# తెలంగాణ శకటం థీమ్ ఖరారు

థీమ్‌తోనే సందడి చేయనుంది. జనవరి 26న కర్తవ్య పథ్ లో తెలంగాణ శకటం మదర్ ఆఫ్ డెమోక్రసీ పేరుతో ప్రదర్శనకు వచ్చే సమయంలో దానికి రెండు వైపులా రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా కొమ్ముకోయ, గుస్సాడి, డప్పుల నృత్యాల కళాకారుల ప్రదర్శన ఉండే అవకాశం ఉంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015లో ఒకసారి, 2020లో మరోసారి రిపబ్లిక్ డే పరేడ్‌లో తెలంగాణ శకటం కనువిందు చేసింది. మళ్లీ నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర శకటానికి అవకాశం లభించింది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల శకటాలకు సంబంధించి ఎంపిక పనులు గత నెలలోనే పూర్తయ్యాయని చెప్పారు. ఇటీవల తాను ప్రధాని మోదీని కలిసిన సమయంలో తెలంగాణ శకటానికి కూడా అనుమతి ఇవ్వాలని తాను కోరగా ఆయన ఓ లేఖ ఇవ్వాలని చెప్పినట్లుగా గుర్తు చేశారు. గత ప్రభుత్వం కేంద్రంతో సఖ్యతగా లేకపోవడం వల్ల ఇన్నాళ్లూ తెలంగాణ శకటం పరేడ్ లో కనిపించలేదని రేవంత్ రెడ్డి అన్నారు. తాను కోరగానే ప్రధాని తెలంగాణ శకటానికి అంగీకరించారని అన్నారు. మరోవైపు రిపబ్లిక్ డే పరేడ్ కోసం ఎంపికైన ఏపీ శకటం కూడా ఎంపికైంది. ఈసారి డిజిటల్ క్లాస్ రూమ్ థీమ్‌తో ప్రదర్శన చేయనున్నారు. దేశంలోనే తొలిసారిగా 62 వేల డిజిటల్ క్లాస్ రూమ్‌ల ద్వారా ఏపీలో విద్యాబోధన చేస్తున్నారని ప్రభుత్వం చెబుతోంది. అందుకే ఈసారి అదే థీమ్ ను వారు ఎంచుకున్నారు. జనవరి 26న కర్తవ్య పథ్‌లో వికసిత్ భారత్ థీమ్‌లో భాగంగా రిపబ్లిక్ డే వేడుకల్లో తెలంగాణ, ఏపీ శకటాలు కనువిందు చేయనున్నాయి.

# తెలంగాణలో నిరంతర వెలుగు

సమీక్షించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి.శ్రీధర్ బాబులతో కలిసి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్తు వినియోగం, 24 గంటలపాటు నిరంతర విద్యుత్తు సరఫరా, విద్యుత్తు సంస్థల ఉత్పత్తి, కొత్తగా ఉత్పత్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల్లో ఇచ్చిన గృహజ్యోతి పథకానికి 2వందల యూనిట్లను అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, వివిధ విద్యుత్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం, డిస్కమ్లు పనితీరు, ఆర్థిక పరిస్థితిపైనా వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2014 నుంచి ఇప్పటిదాకా విద్యుత్ కంపెనీలకు, విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) మధ్య జరిగిన ఒప్పందాలు, ఆ ఒప్పందాల్లోని అంశాలు, విద్యుత్తుకు చెల్లించిన ధరలు వంటివాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి, పూర్తి వివరాలను అందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్థిక సంవత్సరాల వారీగా జరిగిన ఒప్పందాలను, వాటిలోని అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కువ ధర చెల్లించే విధంగా జరిగిన ఒప్పందాలకు కారణాలేమిటో కూడా నివేదించాలని ఆదేశించారు.బహిరంగ మార్కెట్లో ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందో, ఆ కంపెనీల నుంచే విద్యుత్ కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటిదాకా సరైన విద్యుత్ పాలసీని రూపొందించడకపోవడంతో వివిధరకాల ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యుత్తు విధానాలను అధ్యయనం చేయాలని, ఆ రాష్ట్రాల్లోని విద్యుత్తు పరిస్థితులు, మెరుగైన విధానం ఏ రాష్ట్రంలో ఉందో అధ్యయనం చేసి, నివేదికలను ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని రాష్ట్రాలకంటే మెరుగైన విద్యుత్తు విధానాన్ని తెలంగాణలో అమలుచేయడానికి నిపుణులతో చర్చించి, అసెంబ్లీలోనూ అన్ని రాజకీయపార్టీల ప్రజా ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించి, సరికొత్త విద్యుత్ పాలసీని తీసుకు వస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలలో ఒకటైన గృహజ్యోతి పథకం ద్వారా ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ పరంగా విద్యుత్తు ఉత్పత్తిని పెంచడానికి, మరిన్ని విద్యుత్ సంస్థలను ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ దుర్వినియోగాన్ని అరికట్టాలని, నాణ్యతను పెంచాలని సూచించారు. విద్యుత్తును నిరంతరం సరఫరా చేయడంలో ఎలాంటి అవాంతరాలు రాకుండా పటిష్టంగా, ముందస్తు చర్యలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# రామమందిరం పొలిటికల్ ప్రాజెకు

తేలిపోయింది. అయోధ్యలో జరిగే కార్యక్రమాన్ని ఆరెస్సెస్, బీజేపీ ఈవెంట్ గా అభివర్ణిస్తూ ఈ ఆహ్వానాన్ని గౌరవపూర్వకంగా తిరస్కరిస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ హాజరుపై ఓ ప్రకటన విడుదల చేశారు. ఇందులో రాముడిని దేశంలో లక్షలాది మంది పూజిస్తారని, మతం వ్యక్తిగత విషయమని తెలిపారు.అయితే ఆర్ఎస్ఎస్/బిజెపి చాలా కాలంగా అయోధ్యలో ఆలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా తయారుచేశాయన్నారు. అసంపూర్తిగా ఉన్న ఈ ఆలయాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు ప్రారంభించడం ఎన్నికల లబ్ధి కోసం ముందుకు తెచ్చినట్లు స్పష్టమవుతోందన్నారు.

# ఎన్నికల వేళ ఆట మొదలు

తుది కసరత్తు చేస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఇక, ఈ నెల మూడో వారం నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించాలని భావిస్తున్నారు. ప్రతీ పార్లమెంట్ పరిధిలో పార్టీ కేడర్ తో స్వయంగా జగన్ సమావేశాలు నిర్వహించనున్నారు. అయిదేళ్ల కాలంగా ప్రభుత్వం ఏరకంగా పాలన చేసిందీ పార్టీలో నిర్ణయాలు ఎన్నికల కార్యాచరణ గురించి ముఖ్యమంత్రి పార్టీ కేడర్ కు వివరించనున్నారు. ఉత్తరాంధ్ర నుంచి ముఖ్యమంత్రి జగన్ ఈ సమావేశాలు ప్రారంభించనున్నారు. కేడర్ ను ఎన్నికలకు సమాయత్తం చేయటంతో పాటుగా పార్టీ పరంగా అందరినీ ఐక్యంగా పని చేసేలా సీఎం దిశా నిర్దేశం చేయనున్నారు.

### పార్టీ కేడర్ మధ్యకు జగన్

రోజుకు రెండు జిల్లాల చొప్పున ముఖ్యమంత్రి కేడర్ మీటింగ్స్ నిర్వహించేలా కార్యాచరణ సిద్దం చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో అభ్యర్దుల ఎంపిక వెనుక కారణాలు వివరించి గెలుపు బాధ్యత తీసుకోవాలని సూచించనున్నారు. సిట్టింగ్ లను మార్చిన నియోజకవర్గాల్లో సీట్లు కోల్పోయిన వారికి భవిష్యత్ లో ఇచ్చే ప్రాధాన్యత ఈ సమావేశాల్లోనే జగన్ కార్యకర్తల సమక్షంలో వెల్లడించనున్నారని చెబుతున్నారు. ఇక కొత్త మేనిఫెస్టోల రూపకల్పన పైన జగన్ ఈ నెలాఖరులోగా కమిటీ ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది. 209 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలో 96 శాతం హామీలను అమలు చేసిన విషయాన్ని వివరిస్తూనే వచ్చే ఎన్నికల హామీలు మేనిఫెస్టోల పైన నిర్ణయం చేయనున్నారు.

### ఇక ఎన్నికల ప్రచారం

ఇక, ప్రతిపక్షాలు పొత్తులు, సీట్ల లెక్కల వేళ ఆ పార్టీల్లో మరింత గందరగోళం ఏర్పడుతుందని వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు. జగన్ ఈ సారి సీట్ల ఖరారులో అమలు చేస్తున్న సామాజిక న్యాయం అమలు చేసిన సంక్షేమం తమకు కలిసి వస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తనకు వ్యతిరేకంగా అందరూ ఏకమై ఎన్నికల బరిలోకి దిగుతున్న సమయంలో జగన్ ప్రచారంతో ఎలాంటి సరళితో ముందకు వెళ్తారు ప్రతిపక్షాలను టార్గెట్ చేసేందుకు ఏ అస్త్రాలను ప్రయోగిస్తారానేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

# వాహనదారులకు గుడ్ న్యూస్

వరకూ పెంచింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 3.59 కోట్ల చలానాలు పెండింగ్ లో ఉన్నాయి. వీటిలో ప్రభుత్వం డిసెంబర్ 25 వరకూ విధించిన చలానాలపై భారీగా రాయితీ ప్రకటించింది. బైక్ లు, ఆటోలకు 80 శాతం, ఆర్టీసీ బస్సులకు 90 శాతం, ఇతర వాహనాలు అన్నింటికీ 60 శాతం రాయితీతో చలానాలు చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వాహనదారుల నుంచి భారీ స్పందన వచ్చింది.తెలంగాణలో పెండింగ్ లో ఉన్న 3.59 కోట్ల చలానాల్లో ప్రభుత్వం ఇచ్చిన ఆఫర్ ను వాడుకుని బుధవారం వరకూ 1.05 కోట్ల చలానాలను వాహనదారులు చెల్లించేశారు. దీంతో ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చింది. అయితే చాలా చోట్ల సర్వర్ పనిచేయడం లేదనే ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఆన్ లైన్లో చెల్లింపులు చేయడం అసాధ్యంగా మారింది. ఈ నేపథ్యంలో వాహనదారులు చలాన్ల చెల్లింపు కేంద్రాల వద్ద బారులు తీరారు. గడువు పొడిగించాలని ప్రభుత్వానికి వినతులు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జనవరి 31 వరకూ డిస్కౌంట్ తో చలానాలు చెల్లించేందుకు వాహనదారులకు మరో అవకాశం ఇచ్చింది.

# ధరణిపై ఐదుగురు సభ్యులతో కమిటీ

ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌గా పని చేసిన రేమండ్ పీటర్ ను ఈ కమిటీలో సభ్యులుగా స్థానం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం. భూ చట్టాల నిపుణుడు, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం అనుబంధ ఆచార్యుడు సునీల్, రెవెన్యూ చట్టాలపై అవగాహన ఉన్న రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూదన్ ను కూడా ఈ కమిటీలో నియమించారు. ఈ కమిటీ ధరణి పోర్టల్లోని సమస్యలను గుర్తించి వారికి పరిష్కారాలను కనుగొని ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంది. వీలైనంత త్వరగా ఈ నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించింది రేవంత్‌రెడ్డి సర్కార్. రాష్ట్రంలోని భూ సమస్యలకు పరిష్కారం చూపేలా ఈ కమిటీ పనిచేయనుంది.ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు దోచుకుందని కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసింది. అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతం వేస్తామని పదేపదే ప్రకటించింది. అంతేకాదు ధరణి స్థానంలో భూమాతను తీసుకొస్తామని కూడా ఎన్నికల ముందు ప్రకటించింది కాంగ్రెస్. ఈ క్రమంలో ముందుగా ధరణిలో సమస్యలను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో పేరుకుపోయన భూ సమస్యలకు కారణమైన పోర్టల్‌లో మార్పులు చేర్పులు చేస్తే తప్ప పరిష్కారం సాధ్యం కాదని, రెవెన్యూ అకారులు కూడా ప్రభుత్వానికి ఇప్పటికే సూచించారు. పోర్టల్‌లో సాంకేతికంగా అనేక సమస్యలు ఉన్నాయని నివేదించారు. దీంతో ధరణి పోర్టల్‌లో సమస్యలను తొలగించి సరికొత్తగా రూపొందించాలని నిర్ణయించింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ దిశగా ఐదుగురు సభ్యుల కమిటీ పనిచేయనుంది. కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం తెలంగాణ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. 2020 అక్టోబరు 29న ధరణిని ప్రారంభించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. సాగు భూముల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల ప్రక్రియను పోర్టల్ ద్వారా నిర్వహిస్తున్నారు. పోర్టల్లో భూముల ఖాతాలు ఉన్న వారికే పట్టా పాసు పుస్తకాల జారీ చేస్తున్నారు. ధరణి వెలుపల 18 లక్షల మంది వరకు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ధరణి పోర్టల్‌తో లక్షల్లో పెండింగ్ సమస్యలు ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. వీటన్నింటిపై సమగ్రంగా అధ్యయనం చేసి పోర్టల్‌ను పునర్నిర్మించే బాధ్యతను కమిటీకి అప్పగించింది కాంగ్రెస్ ప్రభుత్వం. కొత్త సమస్యలు తలెత్తకుండా ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుకోవడంలో భాగంగానే ఈ కమిటీని ప్రభుత్వం వేసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే ధరణి పోర్టల్‌లో 33 మాడ్యూళ్లను అమల్లోకి తీసుకొచ్చినా భూముల సమస్యలు పరిష్కారం కాలేదు. అందుకే భూమాత పోర్టల్ తీసుకురావడానికి ముందే ఉన్న సమస్యలకు పరిష్కరించి అవి మళ్లీ తలెత్తకుండా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వం నియమించిన ఈ ఐదుగురు సభ్యుల కమిటీ జిల్లాల్లో పర్యటించి భూ సమస్యలపై అధ్యయనం చేయనుంది. కమిటీకి కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని ప్రభుత్వం సూచించింది. భూ సమస్యల మూలాలను కనుగొని వాటి పరిష్కారాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# లైన్ క్లియర్, త్వరలో ఉద్యోగాల భర్తీ

వాయిదాలు పడటంతో నియామక ప్రక్రియలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ నేతలు టీఎస్పీఎస్సీపై పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. టీఎస్పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని బోర్డునే మార్చేయాలని డిమాండ్ చేశారు.ఆ తర్వాత బీఆర్ఎస్ అధికారం కోల్పోయి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జనార్ధన్ రెడ్డి సహా సభ్యులు రాజీనామా చేశారు. అయితే గవర్నర్ వారి రాజీనామాలకు ఆమోదం తెలపకుండా హోల్ట్‌లో పెట్టారు. పేపర్ లీక్ ఘటనపై క్లారిటీ ఇచ్చాకే వారి రాజీనామాలకు ఆమోదం తెలపాలని గవర్నర్ భావించారు. అయితే టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామాలను వెంటనే ఆమోదించాలని గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం కోరుతోంది. ఈ మేరకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మంగళవారం గవర్నర్ తమిళిసైకి లేఖ రాశారు. టీఎస్‌పీఎస్సీకి ఛైర్మన్ లేకపోవడంతో ఉద్యోగాల భర్తీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నామని లేఖలో పేర్కొన్నారు. నెలరోజులుగా ఛైర్మన్, సభ్యుల రాజీనామాలు ఆమోదించలేదని ఇలా అయితే ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో జాప్యం జరుగుతుందన్నారు. ఛైర్మన్ లేకపోవడం వల్ల పరీక్షల నిర్వహణపై ఏ నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ మేరకు వారి రాజీనామాలు ఆమోదించాలని కోరారు. ఈ నేపథ్యంలో తాజాగా వారి రాజీనామాలను ఆమోదిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో కొత్త కమిషన్ ఏర్పాటు, సభ్యుల నియామకానికి లైన్ క్లియర్ అయినట్టైంది. కమిషన్ ఏర్పాటు తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలయ్యే ఛాన్స్ ఉంది.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా అవగాహన



**జగిత్యాల** సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బతకపల్లి గ్రామంలో పోలీస్ కళా బృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహణ, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు..ఆనంతరం ఎస్.ఐ సతీష్ మాట్లాడుతూ నేను సైతం అనే కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు ,యూత్ చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని ,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగదలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కడప జిల్లాలో భారీగా ఎస్సైల బదిలీలు

**కడప** కడప జిల్లాలో ఎస్సైల బదిలీలు జరిగాయి. కడప చిన్నచౌక్ ఎస్సై తులసినాగ ప్రసాద్ రాజుపాలెం కు, రాజుపాలెం ఎస్సై రాజగోపాల్ కడప విఆర్ కు, గోపవరం ఎస్ఐ చంద్రశేఖర్ తాళ్ల ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు.తాళ్ల పొద్దుటూరు ఎస్ఐ మోహన్ కడప విఆర్ కు అటాచ్ చేసారు. తొండూరు ఎస్ఐ హనుమంతు తలమంచి పట్నం ఎస్సైగా బదిలీఅయ్యారు. వి ఆర్ లో ఉన్న లక్ష్మీనారాయణ తొండూరు ఎస్సైగా నియామించారు.తలమంచిపట్నం ఎస్ఐ గోపీనాథ్ రెడ్డి కడప విఆర్ కు అటాచ్ అయ్యారు. కడప 2 టౌన్ ఎస్సై జయరాములు బి కోడూరు ఎస్సై గా, బి కోడూరు ఎస్సై వెంకటరమణ కడప విఆర్ కు అటాచ్అయ్యారు. కడప విఆర్ లో ఉన్న ఆర్ వి కొండారెడ్డి చాపాడు ఎస్సై గా బదిలీఅయ్యారు.చాపాడు ఎస్సై మొయినుద్దీన్ ముద్దనూరు, ముద్దనూరు ఎస్సై చంద్రమోహన్ కడప తాలూకా, కడప తాలుకా ఎస్సై రామకృష్ణ ప్రొద్దుటూరు 2 టౌన్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ప్రొద్దుటూరు2 టౌన్ ఎస్సై సురేష్ మైలవరం ఎస్సై గా బదిలీ చేసారు. మైలవరం ఎస్సై బివి కృష్ణయ్య కడప 1 టౌన్, పులివెందుల ట్రాఫిక్ ఎస్సై హాజీ వలి కడప తాలూకా ఎస్సై గా బదిలీ అయ్యారు. వెంటనే సంబంధిత స్టేషన్ లలో రిపోర్ట్ చేసుకోవాలని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాలు జారి చేసారు.

# పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ



**జగిత్యాల :** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన పి. శ్రీనివాస్ బుధవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు... ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియ జేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, లభించిన పదోన్నతి ద్వారా ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించే విధంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార వ్యయ రేట్లు ఖరారు

### - అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చుల నమోదుకు సంబంధించిన వ్యయ రేట్లను ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రచార ఖర్చుల వారీగా రేట్ల ఖరారు అంశంపై సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమీక్షించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సమయంలో తమ ప్రచారం నిమిత్తం చేసే ఖర్చు వివరాలు ఎన్నికల కమిషన్ తరపున నియమించబడిన అకౌంటింగ్ బృందాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో చేసే వివిధ కార్యక్రమాలలో వినియోగించే వివిధ పరికరాల రేట్లను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో ఉన్న అభ్యంతరాలు చర్చించి వాటిని సవరించి, తుది రేట్ల జాబితాను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులు చేసే వివిధ కార్యక్రమాల ఖర్చు లెక్కింపు ముందుగా అందజేసిన రేట్ల ప్రకారం నమోదు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.జే.పి. పార్టీ ప్రతినిధి పోల్సాని సంపత్ రావు, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఏ. ముత్యం రావు, బీఎస్పి పార్టీ ప్రతినిధి ఎన్. గోపాల్ యాదవ్, బి.ఆర్.ఎస్ పార్టీ ప్రతినిధి ఎస్. ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఆర్. ప్రశాంత్ , తెదేపా పార్టీ ప్రతినిధి ఏ.తిరుపతి, ఎన్నికల డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హిందీ నేర్చుకోవద్దని ఎవరూ అనలేదు

**- మెర్రీ క్రిస్మస్ చిత్ర ప్రమోషన్‌లో విజయ్ సేతుపతి**



రాష్ట్రంలో హిందీని నేర్చుకోవద్దని ఎవరూ చెప్ప లేదని, బలవంతంగా రుద్దవద్దని మాత్రమే అంటున్నారని నటుడు 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి అన్నారు. ఆయన హీరోగా నటించిన 'మెర్రీ క్రిస్మస్' చిత్రం ప్రమోషన్‌లో భాగంగా చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన హిందీ లాంగ్వేజ్‌పై జరుగుతున్న కాంట్రవర్సీపై మాట్లాడారు. నాకు కొంతమేర మాత్రమే హిందీలో మాట్లాడటం తెలుసు. ఐదు హిందీ చిత్రాల్లో నటించా. తమిళనాడులో హిందీని నేర్చుకోవద్దని ఎవరూ చెప్పడం లేదు. బలవంతంగా రుద్దవద్దని మాత్రమే చెబుతున్నారు. ఇక్కడ అనేక మంది హిందీని అభ్యసిస్తున్నారు. వీరిపై ఎవరి ఒత్తిడి లేదు. ఈ విషయం గురించి మంత్రి పళనివేల్ త్యాగరాజన్ గతంలో వివరించారు. ఇక్కడ ఈ ప్రశ్న అసందర్భం. ఓటీటీలు అందుబాటులోకి వచ్చిన తర్వాత భాషా సరిహద్దులను అభిమానులు చూడటం లేదు. నా కుమారుడు సూర్య హీరోగా పరిచయమవుతూ నటిస్తున్న తొలి చిత్రం 'ఫీనిక్స్'. మా గురించి బయట చెప్పుకోవద్దని మేం నిర్ణయం తీసుకున్నాం. అందుకే నా కుమారుడి చిత్ర ప్రారంభోత్సవ పూజకు వెళ్లలేదని విజయ్ సేతుపతి పేర్కొన్నారు. విజయ్ సేతుపతి, బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్ జంటగా నటించిన 'మెర్రీ క్రిస్మస్' చిత్రానికి శ్రీరామ్ రాఘవన్ దర్శకుడు. టీను ఆనంద్, సంజయ్‌కపూర్, వినయ్ పాథక్, ప్రతిమా ఖన్నన్, రాధికా ఆప్టే, అశ్విన్ ఖల్సేకర్ తదితరులు ఇతర పాత్రలను పోషించారు. రమేష్ తారణి, సంజయ్ రౌత్రే, జయ తారణి, కెవల్ గార్గ్ నిర్మాతలు. ఈనెల 12వ తేదీన సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తమిళం, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

# హాయ్ నాన్నా సినిమా చూసిన జాన్వీ

**మృణాల్ ఠాకూర్ నటనకు ఫిదా**



దేవర' తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ తాజాగా.. తన ఇన్‌స్టా వేదికగా 'హాయ్ నాన్న' సినిమాపై స్పందించింది. రీసెంట్‌గా 'హాయ్ నాన్న' చిత్రం ఓటీటీలో విడుదల కాగా,ఈ సినిమాని చూసిన జాన్వీ కపూర్.. ఇన్‌స్టా వేదికగా సినిమాపై పొగడ్తల వర్షం కురిపించింది. మరీ ముఖ్యంగా మృణాల్ ఠాకూర్ నటనకు ప్రేమలో పడిపోయా నంటూ ఆమె చెప్పు కొచ్చింది. అలాగే దర్శకుడు, చిత్ర హీరో నేచరల్ స్టార్ నాని గురించి కూడా ఆమె గొప్పగా చెప్పు కొచ్చింది.నాని, మృణాల్ ఠాకూర్ ఉన్న పోస్టర్ షేర్ చేసిన జాన్వీ కపూర్.. మృణాల్ నీ నటనకు ప్రేమలో పడిపోయా. మొదటి ప్రయత్నంలోనే మనసుని హత్తుకునే చిత్రాన్ని రూపొందించిన శౌర్యువ్‌కు కృతజ్ఞతలు. నాని.. ఎప్పటిలాగే చాలా గొప్పగా నటించారని, తన ఇన్‌స్టా స్టోరీస్‌లో చెప్పుకొచ్చింది. జాన్వీ కపూర్ చేసిన ఈ పోస్ట్‌పై చిత్ర నిర్మాణ సంస్థ వైరా ఎంటర్‌టైన్‌మెంట్ స్పందిస్తూ... 'మీ ప్రశంసలు మాకెంతో విలువైనవి' అని సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం జాన్వీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నేచరల్ స్టార్ నాని హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న' మ్యాజికల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయమయ్యారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించింది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. డిసెంబర్ 7న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించింది. రీసెంట్‌గానే ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదలై.. అక్కడ కూడా మంచి ఆదరణను చూరగొంటోంది.

# మహేశ్‌తో సినిమా మాజాగా ఉంటుంది

**- ప్రీరిలీజ్ ఈవెంట్ల్‌ఓ త్రివిక్రమ్ శ్రీనివాస్**




సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ముచ్చటగా మూడోసారి తెరకెక్కిన చిత్రం 'గుంటూరు కారం' పై భారీగా అంచనాలున్నాయి. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ(చినబాబు) ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. భారీ అంచనాల నడుమ సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం గుంటూరులోని నంబూరు క్రాస్ రోడ్స్‌లో అభిమానుల కోలాహలం నడుమ ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక నిమిత్తం గుంటూరు రావడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఈ సినిమా పేరు 'గుంటూరు కారం'. రమణగాడు మీ వాడు, మనందరి వాడు. అందుకని మీ అందరి మధ్యలో ఈ ఫంక్షన్ చేయాలని అనుకున్నాం. చాలారోజుల షూటింగ్ తర్వాత విపరీతంగా అలిసిపోయి కూడా మీ అందరినీ కలవడం కోసం గుంటూరుకి వచ్చారు. రెండో కారణం.. సూపర్ స్టార్ కృష్ణ గారు తెలుగు సినిమాలో విడదీయలేని ఒక అంతర్భాగం. అలాంటి ఒక గొప్ప మహానటుడు, ఒక గొప్ప మనిషితో నేను సినిమా చేయలేదు కానీ, ఆయన నటించిన ఒక సినిమాకి పోసానిగారి దగ్గర అసిస్టెంట్ రైటర్‌గా పనిచేశాను. ఆయనతో డైరెక్ట్‌గా పరిచయం కలిగినటువంటి సందర్భం అదొక్కటి మాత్రమే. ఆ తర్వాత నేను 'అతడు, ఖలేజా' సినిమాలు తీసినప్పుడు ఆయనతో మాట్లాడటం, ఆయనతో గడిపిన ప్రతిక్షణం కూడా నాకు చాలా చాలా అపూర్వమైనది, అమూల్యమైనది. అంత గొప్ప మనిషికి పుట్టినటువంటి మహేష్‌గారు ఇంకెంత అదృష్టవంతుడు అని అప్పుడప్పుడు అనిపిస్తూ ఉంటుంది.ఒక్క సినిమాకి వందశాతం పని చేయాలంటే.. రెండొందల శాతం పనిచేసే హీరో ఎవరైనా ఉన్నారా అంటే అది మహేష్ గారు. ఇది చెప్పడంలో మాత్రం తెలుగు ఇండస్ట్రీలో ఎవ్వరూ కూడా వెనక్కి తిరిగి చూడరు. నేను 'అతడు' సినిమాకి పని చేసినప్పుడు ఎలా ఉన్నారో, 'ఖలేజా'కి పని చేసినప్పుడు ఎలా ఉన్నారో ఈరోజు కూడా ఆయన అలాగే ఉన్నారు. పాతిక సంవత్సరాలైంది అంటున్నారు కానీ, నాకు మాత్రం నిన్న మొన్న పరిచయమైన హీరోలాగే కనిపిస్తున్నారు. చూడటానికి అంత యంగ్‌గా ఉన్నారు. మనసులోనూ అంతే యంగ్‌గా ఉన్నారు. పర్ఫామెన్స్‌లో కూడా అంతే నూతనంగా, అంతే యవ్వనంగానే ఉన్నారు. ఆయనకు మరిన్ని వసంతాలు ఉండాలని, కృష్ణగారి తరపున మీరందరూ ఆయన వెనక ఉండాలని, ఆయన్ని ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జనవరి 12న థియేటర్లలో కలుద్దాం. ఈ సంక్రాంతిని చాలా గొప్పగా జరుపుకుందాం. ఆనందంగా జరుపుకుందాం. రమణగాడితో కలిసి జరుపుకుందాం..' అని అన్నారు.

# ఫిబ్రవరిలోనే భైరవకోన విడుదల




టాలీవుడ్ సందీప్ కిషన్ హీరోగా నటిస్తోన్న చిత్రం ఊరు పేరు భైరవకోన. వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు. వర్ష బొల్లమ్మ ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే ఇదే సమయంలో రజినీకాంత్ నటించిన లాల్ సలామ్, రవితేజ నటించిన ఈగల్ సినిమాలు విడుదలవుతున్నాయి. ఈ నేపథ్యంలో సందీప్ కిషన్ సినిమా విడుదల ఆలస్యమవుతుందంటూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ వార్తలకు ఫుల్ స్టాప్ పెడుతూ ఊరు పేరు భైరవకోన అనుకున్న సమయానికే విడుదలవుతుందంటూ క్లారిటీ ఇచ్చేశాడు సందీప్ కిషన్. పోస్టర్‌ను షేర్ చేస్తూ ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేశాడు సందీప్ కిషన్. ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. విడుదలకు ముందే ఫస్ట్ సింగిల్ నిజమే నే చెబుతున్నా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ.. మ్యూజిక్ లవర్స్ మనసు దోచేస్తోంది. ఈ ఒక్క సాంగ్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. మరోవైపు రెండో సింగిల్ హమ్మ హమ్మ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సారి ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో వస్తున్న వీఐ ఆనంద్ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తాడని ఎక్జయిటింగ్‌గా చూస్తున్నారు.

# గుంటూరులో మహేశ్ బాబు ఎమోషనల్




మహేష్ బాబు , త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో వస్తున్న 'గుంటూరు కారం' ప్రీ రిలీజ్ వేడుక గుంటూరులో జరిన సందర్భంగా నటుడు మహేశ్ బాబు ఎమోషనల్ అయ్యారు. తన తండ్రి కృష్ణ ఉండివుంటే సినిమా మంచిచెడుతు చెప్పేవారని..ఇప్పుడు ఆయన లేనందున మీరే ఇక అంతా చూసుకోవాలని అంటూ అబిమానులను వేడుకున్నారు. ఈ వేడుకకు వేలాదిమంది మహేష్ బాబు అభిమానులు తరలివచ్చి ఈ వేడుకని జయప్రదం చేశారు. ఇదే వేడుకలో మహేష్ బాబు చాలా భావోద్వేగానికి కూడా గురయ్యారు. ఈ 'గుంటూరు కారం' సినిమా మొదలుపెట్టిన తరువాత మహేష్ బాబు తన తండ్రి అయిన సూపర్ స్టార్ కృష్ణ గారిని పోగొట్టుకున్నారు. అంతకు ముందు తల్లి ఇందిరాదేవిని కూడా పోగొట్టుకున్నారు. ఇలా తల్లిదండ్రులను ఒకే ఏడాది పోగొట్టుకొని వున్న బాధలో ఈ 'గుంటూరు కారం' సినిమా షూటింగ్ చేశారు.మధ్యలో కూడా ఎన్నో అవాంతరాలు, ఈ సినిమా గురించి ఎన్నో వార్తలు వచ్చినా సినిమా షూటింగ్ మాత్రం ఆగకుండా, జనవరి 12న విడుదల చేస్తున్నాం అని ఆ తేదీకే అనుకొని నిరంతరం పని చేశారు. ముందు పూజ హెగ్డే అనుకున్నారు, ఆమె తప్పుకుంది, ఆమెకి బదులుగా శ్రీలీల వచ్చింది, తరువాత మీనాక్షి చౌదరి కూడా ఇందులో రెండో కథానాయికగా చేసింది. సినిమాటోగ్రఫర్ మధ్యలో తప్పుకున్నాడు, వేరే అతను వచ్చాడు, అయినా సినిమా అనుకున్నట్టుగానే పూర్తి చేసి అనుకున్న తేదీకి విడుదల చేస్తున్నారు. 'గుంటూరు కారం' ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాదులో జరగాల్సి వుండింది, కానీ ఇక్కడ అనుమతి దొరకలేదు, ఏమి చెయ్యాలా అని అలోచించి గుంటూరు పట్టణంలో చేద్దామని అక్కడ అనుమతి తీసుకున్నారు. ఈ వేడుకకి వచ్చిన అభిమానుల సందోహాన్ని చూసి మహేష్ బాబు ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. 'నాన్నగారు ఉంటే అతని ఫోన్ కాల్ కోసం ఎదురు చూసేవాడిని. అతను సినిమా ఎలా వుంది కలెక్షన్స్ అన్నీ చెప్పేవారు, ఇప్పుడు నాన్నగారు లేరు, నాకు అమ్మయినా, నాన్నయినా అన్నీ మీరే! మీరే నాకు సినిమా ఎలా వుందో చెప్పాలి,' అంటూ భావోద్వేగానికి గురయ్యారు.

# కేసీఆర్ దిగిపోయే వేళ

# ప్రగతిభవన్‌లో కంప్యూటర్లు మాయం

## - సీసీటీవీలో షాకింగ్ వీడియో






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు పాలన సాగించిన కేసీఆర్ ఇటీవల అధికారాన్ని పోగొట్టుకొని ప్రతిపక్షానికి పరిమితమయ్యారు. ఇక తెలంగాణలో పాలనాపకాలు చేపట్టిన కాంగ్రెస్ గతంలో కేసీఆర్ పరిపాలనలో జరిగిన వ్యవహారాలన్నింటిని ఒక్కొక్కటిగా వెలుగులోకి తీసుకువస్తుంది. వివిధ శాఖలలో వేల కోట్ల రూపాయల రుణాలు, లక్షల కోట్ల రూపాయల అప్పులు, ధరణి పోర్టల్ లో జరుగుతున్న అక్రమాలు, మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో జరిగిన అవకతవకలు ఇలా షాక్ అయ్యే అంశాలు బయటకు వస్తున్నాయి. ఇక తాజాగా మరొక వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ప్రగతి భవన్ నుండి నాలుగు కంప్యూటర్లు మాయంమైనట్టు అధికారులు గుర్తించారు. ప్రగతి భవన్ నుండి ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు అర్ధరాత్రి ఓ వ్యక్తి నాలుగు కంప్యూటర్లను కారులో తీసుకువెళ్లినట్టు విషయం వెలుగులోకి వచ్చింది. ప్రగతి భవన్లోకి వెళ్లి 4 కంప్యూటర్లను తీసుకొని ఓ వ్యక్తి డిసెంబరు మూడవ తేదీ అర్ధరాత్రి వెళ్ళినట్టు ప్రగతి భవన్ సీసీటీవీ ఫుటేజ్ లో బయటపడింది. ప్రగతి భవన్లో నాలుగు కంప్యూటర్లు మాయం కావడంతో సీసీటీవీ ఫుటేజ్ చూసిన అధికారులు అర్ధరాత్రి అనుమానాస్పదంగా ఓ కారులో నాలుగు కంప్యూటర్లను తీసుకువెళ్లడాన్ని గుర్తించారు. అర్ధరాత్రి కేసీఆర్ ప్రగతిభవన్లోకి వచ్చింది ఎవరు? ఆ కారు ఎవరిది? తీసుకువెళ్లిన 4 కంప్యూటర్లు దేనికి సంబంధించినవి? అందులో ఉన్న డేటా ఏమిటి? అవి కేసీఆర్ కుటుంబ సభ్యులకు సంబంధించినవా? లేక ప్రభుత్వానికి సంబంధించినవా, ఇలా రకరకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు ప్రగతిభవన్లో కొన్ని హార్డ్ డిస్క్ లు కూడా మాయమయ్యాయి అని గుర్తించారు. అసలు ప్రగతిభవన్లోకి కేసీఆర్ అనుమతి లేకుండా ఎవరు వచ్చే అవకాశం లేదు. అలాంటి సమయంలో కెసిఆర్ కు తెలిసే కంప్యూటర్లు మాయమైనట్టుగా చర్చ జరుగుతుంది.

ప్రగతి భవన్ లో నుంచి కంప్యూటర్లు తీసుకు వెళుతుంటే సెక్యూరిటీ అధికారి ఏం చేస్తున్నాడు? ప్రగతి భవన్ లో పనిచేసిన అధికారులకు ఈ విషయం తెలియదా? వంటి ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ దీన్ని సీరియస్ గానే తీసుకున్న రేవంత్ రెడ్డి సర్కార్ ప్రగతి భవన్ లో నుంచి మాయమైన కంప్యూటర్ల వెనుక ఉన్న లోగుట్టు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. కంప్యూటర్లు మాయమైన రోజు ఉన్న ప్రగతి భవన్ సెక్యూరిటీకి నోటీసులు ఇచ్చి సమాచారాన్ని రాబట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మరి ఈ వ్యవహారంలో ఏం జరుగుతుందో తెలియాల్సి ఉంది.

# ప్రాణం తీసిన చికెన్ ముక్క

## - గొంతులో చికెన్ ముక్క ఇరుక్కోని వ్యక్తి మృతి



**రంగారెడ్డి (ప్రశ్న న్యూస్)** మృత్యువు ఏ రూపంలో వస్తుందో అస్సలు ఊహించలేం. సరదాగా దావత్ చేసుకుందామని రుచిగా వండుకున్న చికెన్ మృత్యువుగా మారి ఓ వ్యక్తి ప్రాణాన్ని తీసేసింది. ఈ విషాదకర ఘటన రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం ఏలికట్ట గ్రామంలో చోటు చేసుకుంది. గొంతులో చికెన్ ముక్క ఇరుకొని వ్యక్తి మృతి చెందటం గమనార్హం. ఝూర?ండ్ రాష్ట్రానికి చెందిన జితేంద్ర కుమార్ వర్మ, ధర్మేందర్ తివారి గత కొంతకాలంగా ఎలికట్ట గ్రామంలో అద్దెకు ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే రాత్రి ఇద్దరు సంతోషంగా పార్టీ చేసుకోవాలనుకున్నారు. అందుకోసం చికెన్ వండుకున్నారు, పూరీలు కూడా చేసుకున్నారు. అందులోకి మద్యం కూడా తెచ్చుకున్నారు. వంట అంతా పూర్తయిన తర్వాత ఎంతో సంతోషంగా పార్టీని ఆస్వాధిస్తుండగా అనుకోని విషాదం పలకరించింది.మద్యం తాగుతూ భోజనం చేస్తుండగా జితేంద్రకుమార్ ఒక్కసారిగా కింద పడిపోయాడు. ఏమైందని చూసే సరికి ఉలుకూ పలుకూ లేకుండా పడి ఉన్నాడు. లేపేందుకు రకరకాల ప్రయత్నాలు చేసినా ఫలితం లేదు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు క్లుస్ టిమ్‌తో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గొంతులో చికెన్ ముక్క ఇరుకొని మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ధర్మేందర్ తివారి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో కులగణన ప్రక్రియ షెడ్యూల్‌లో మార్పులు

## - ఆ పది రోజుల్లోనే పూర్తి



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులగణన ప్రక్రియ షెడ్యూల్‌లో మార్పులు చేర్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 19వ తేదీ నుంచి 28వ తేదీలోగా కులగణన ప్రక్రియ పూర్తి చేయాలని ఏపీ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. గ్రామవార్డు సచివాలయ సిబ్బంది, ఎన్యుమరేటర్లు వారం రోజుల్లో ఇంటింటికీ వెళ్లి కులగణన ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం సూచించింది. మొత్తం 10 రోజుల్లో ఈ కుల గణన ప్రక్రియ పూర్తి అవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇంటింటికి కులగణన ప్రక్రియలో అందుబాటులోని లేని వ్యక్తులకు సచివాలయాల్లో నమోదుకు అవకాశం కల్పిస్తామని తెలిపింది. సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకూ ఐదు రోజులపాటు వెసులుబాటు కల్పించింది. ఫిబ్రవరి 15వ తేదీ నాటికి గ్రామవార్డు సచివాలయాల శాఖ వద్ద కులగణనకు సంబందించిన తుది నివేదిక సిద్ధం కావాలని ప్రభుత్వం ఆదేశించింది. కులగణన కోసం సచివాలయ సిబ్బందికి ఇచ్చే శిక్షణను జనవరి 11వ తేదీలోగా ముగించాలని ఆదేశించింది. ఎన్యూమరేటర్లు, సచివాలయ సిబ్బంది, సూపర్ వైజర్ల మ్యాపింగ్ 12వ తేదీ లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కులగణనలో భాగంగా సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి అంశాలపై వివరాలు సేకరించాలని ఏపీ సర్కారు నిర్ణయించింది. కాగా, దేశంలోని పలు రాష్ట్రాలు కూడా కులగణన చేపడుతున్న విషయం తెలిసిందే. జాతీయ స్థాయిలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి పలు రాజకీయ పార్టీల నేతలు.

# జీవితంలో జగన్ ఇక గెలవడు

## - తుని సభలో చంద్రబాబు వ్యాఖ్యలు



తుని (ప్రశ్న న్యూస్) వచ్చే ఎన్నికల్లో టీడీపీ- జనసేన కూటమి గెలవడం ఖాయమని టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. జీవితంలో ఎప్పుడూ జగన్ గెలిచే అవకాశాలు లేవని, రాష్ట్రంలో రాజకీయం మరిందని చెప్పడానికి తునినే సాక్ష్యమన్నారు. 'రా.. కదలి రా' కార్యక్రమంలో భాగంగా తునిలో చంద్రబాబు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో తాము ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభలకు ఎక్కడ చూసినా జనం బ్రహ్మరథం పడతున్నారని అన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని, త్వరలో సునామీగా మారుతుందన్నారు, సునామీలో వైసీపీ చిరునామా గల్లంతవుతుందని, మూడు నెలల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్ అహంకారమే ఆయన అంతానికి దారితీసే పరిస్థితి వచ్చిందని, వైసీపీని చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలపాలని ప్రజలకు చంద్రబాబు సూచించారు. జగన్ రాతియుగం పోవాలని, టీడీపీ-జనసేన స్వర్ణయుగం రావాలన్నారు.

### - ప్రజల జీవిత ప్రమాణాల్లో మార్పు వచ్చిందా.?

'సైకో జగన్‌కు ఐదు కోట్ల మంది ప్రజలకు మధ్య పోరాటం జరుగుతుంది. ఐదేళ్లలో ప్రజల జీవిత ప్రమాణాల్లో మార్పు వచ్చిందా? కల్తీ మద్యంతో ఆడబిడ్డల తాళిబొట్లతో ఆడుకునే పరిస్థితి రాష్ట్రంలో ఉంది. సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికిన పార్టీగా టీడీపీకి పేరుంది. త్వరలోనే పేదలు, రైతుల సంక్షేమ రాజ్యం వస్తుంది. ఇంటింటికీ వెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాలి. మీ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా. కౌలు రైతులను ఆదుకునే బాధ్యత తీసుకుంటా. వెనుకబడిన వర్గాలకు సమర్ధ నాయకత్వం ఇచ్చిన పార్టీ టీడీపీ.. వెనుకబడిన వర్గాల కోసం జయహో బీసీ తీసుకొచ్చాం. అన్ని వర్గాలను గౌరవించే బాధ్యత తీసుకుంటాం. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' తప్పకుండా అమలు చేస్తా. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ. తెలుగుజాతిని స్వర్ణయుగం వైపు నడిపే బాధ్యత తీసుకుంటా. ప్రపంచంలో తెలుగుజాతి నంబర్‌వన్‌గా ఉండాలనేది నా సంకల్పం' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### - రాజకీయాలకు అర్హత లేని వ్యక్తి జగన్?

పేదరికం లేని సమాజం చూడాలనే ఎన్టీఆర్ కలను సాకారం చేస్తానని, పేదరికం నుంచి ప్రతి ఒక్కరూ బయటపడేలా చూస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాజకీయాలకు అర్హత లేని వ్యక్తి జగన్ అని, నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఎస్సీలు, ఎస్టీలు అంటే జగన్‌కు లెక్క లేదని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం రూ.13 లక్షల కోట్లు అప్పు చేసిందని, ఆదాయంతో సమానంగా వడ్డీలు, అసలు కట్టే పరిస్థితి లేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టించి ఆదాయం పెంచుతామని, పెంచిన ఆదాయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అమరావతే రాజధాని అని జగన్ అధికారంలోకి వచ్చారని, వచ్చిన తర్వాత అమరావతిని పట్టించుకోలేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెంచి ప్రజలకు భారం మోపారన్నారు. దేశంలోనే అత్యధిక పెట్రోల్ ధరలు ఏపీలోనే ఉన్నాయని ఆరోపించారు. నాసిరకం, కల్తీ మద్యం తీసుకువచ్చారని, దాని వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. తెలుగుజాతికి దశ, దిశ చూపిస్తామని, రూ.200 పెన్షన్‌ను రూ.2 వేలకు పెంచింది టీడీపీనేనని తుని బహిరంగ సభలో చంద్రబాబు పేర్కొన్నారు.

# నెల రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

## - ప్రతిపక్షంగా నిలదీస్తామని కేటీఆర్ హెచ్చరిక

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విధ్వంసమైన తెలంగాణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేండ్ల పాలనలో వికాసం వైపు నడిపించారు. రాష్ట్రాభివృద్ధిపై ఎక్కువ దృష్టి పెట్టడం వల్లే పార్టీ శ్రేణులకు తక్కువ సమయం కేటాయించాల్సి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం వరంగల్ లోక్‌సభ నియోజకవర్గంపై తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చింది 6 గ్యారెంటీలు కాదు 420 హామీలు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు గుర్తు చేస్తూనే ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి 100 రోజుల సమయం ఇద్దామనుకున్నాం. కానీ, గవర్నర్ ప్రసంగం, శ్వేత పత్రాలతో బీఆర్ఎస్ ను, కేసీఆర్ ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీయే మొదలు పెట్టిందని కేటీఆర్ మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు మా మీద అకారణంగా నిందలు వేస్తే ఊరుకునేది లేదని కేటీఆర్ హెచ్చరించారు. అందుకే అసెంబ్లీలో కాంగ్రెస్ ను గట్టిగా నిలదీశామని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అబద్ధాలు చెప్పి తప్పించుకోవాలని చూస్తే ప్రధాన ప్రతిపక్షంగా నిలదీస్తామని కేటీఆర్ తేల్చి చెప్పారు. ప్రజలను వంచించాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి సినిమా ఇంకా మొదలు కాలేదని, అసలు సినిమా ముందుందని హాట్ కామెంట్స్ చేశారు కేటీఆర్. నెల రోజుల్లోనే కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత మొదలైందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. 420 హామీల్లో ఇప్పటికే కొన్నింటిపైన తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. నిరుద్యోగ భృతి హామీ ఇవ్వనేలేదని అసెంబ్లీ వేదికగా భట్టి విక్రమార్క అబద్ధమాడారని మండిపడ్డారు. కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని వాళ్ళ 420 హామీలతోనే ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు మంచి చేసే అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ అక్కసుతో రద్దు చేస్తోందని, వాటిపై ప్రజల్లో అసంతృప్తి నెలకొంటోందన్నారు. పేదలకు మనం అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు కేటీఆర్. జిల్లాలు రద్దు చేస్తామని అవగాహన లేకుండా సీఎం రేవంత్ మాట్లాడుతున్నారని.. జిల్లాలు రద్దు చేస్తే ప్రజలు ఊరుకుంటారా? అని కేటీఆర్ నిలదీశారు. "ప్రజలు మనతో ఉన్నారనే ధీమాలో ఎన్నికల దాకా ఉన్నాం. ఓరుగల్లు అంటే ఉద్యమాల వీరగడ్డ. వరంగల్ జిల్లాలోనూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే మన నేతలు ఓడిపోయారు. ఓరుగల్లు మన జయశంకర్ సార్ పుట్టిన నేల. 2014, 2019లో వరంగల్ ఎంపీ సీటును బీఆర్ఎస్ గెలిచింది. ఈసారి కూడా వరంగల్ లో గులాబీ జెండా ఎగరాలి. ఇది 8వ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన సన్నాహక సమావేశం. ఈ సమావేశాల్లో పార్టీ బలోపేతానికి ఎన్నో సూచనలు వస్తున్నాయి. పార్టీ పరంగా లోపాలు సమీక్షించుకుంటాం. పార్లమెంటు ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసుకుంటాం. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పక్కన పెట్టి పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టి విజయం దిశగా పనిచేద్దాం. కార్యకర్తల్లో ఉత్సాహం యధావిధిగా ఉంది. ఇదే చైతన్యంతో పార్లమెంటు ఎన్నికల్లో గట్టిగా పని చేయాలి. మనల్ని ప్రజలు పూర్తిగా తిరస్కరించలేదనే విషయం మనం గుర్తుంచుకొని ముందుకు పోదాం. కేసీఆర్ కరెంటు పరిస్థితి బాగు చేశారని చిన్న పిల్లవాడిని అడిగినా చెబుతాడు. తెలంగాణ అభివృద్ధి కోసం కేసీఆర్ తన రక్తాన్ని రంగరించారు. చెమట ధార పోశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు పేద ప్రజలను నష్టపరిచాయి. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని పార్టీ శ్రేణులకు సూచించారు కేటీఆర్.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588